నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మహబూబ్‌నగర్

ఆదివారం | మార్చి 02, 2025 | www.navatelangana.com

నేడు, రేపు కేవీపీఎస్ రాష్ట్రస్థాయి సమావేశాలు

నవతెలంగాణ -మహబూబ్ నగర్ ప్రాంతీయప్రతినిధి



కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్రస్థాయి సమావేశాలు నేడు, రేపు మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో జరగనున్నాయి. మహబూబ్ నగర్ పట్టణం, లక్ష్మీ నగర్ కాలనీ అరుంధతి భవనంలో కేవీపీఎస్ రాష్ట్ర స్థాయి సమా వేశాలు నిర్వహించ నున్నారు.మతోన్మాదానికి వ్యతిరే కంగా రాష్ట్రస్థాయి సెమినార్ నిర్వహించ బోతు న్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాణిక్యం రాజు,ఎం.కురుమయ్య తెలిపారు. మొదటిరోజు సమావేశానికి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి, కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించనున్నారు. కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు రాష్ట్ర స్థాయి నాయకులు అన్ని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు హజరకానున్నట్టు వారు తెలిపారు.నేడు జరిగే రాష్ట్రస్థాయి సెమినార్‌లో యువకులు,విద్యార్థులు, విద్యావంతులు,ప్రజాసంఘాల నాయకులు,మేధావులు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

నెల రోజులు జిల్లాలో పోలీస్ యాక్ట్ అమలు

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

జిల్లాలో శాంతి భద్రతల దృష్ట్యా, ప్రశాంతత ను పెంపొందించేందుకు 01 మార్చి 2025 నుండి 31 మార్చి 2025 వరకు, జిల్లా అంతటా 30 పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డి.జానకి, శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.. పోలీస్‌యాక్టు 1861 అమలులో ఉన్నందున జిల్లాలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి లేదా పోలీస్ ఉన్నత అధికారుల నుంచి అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగులు, ఊరేగింపులు, ధర్నాలు చెయ్యరాదని,. నిషేధిత ఆయుధములు అయిన కత్తులు, చాకులు, కర్రలు, జెండా కర్రలు, దుడ్డుకర్రలు, తుపాకులు ప్రేలుడు పదార్థములు, నేరమునకు పురిగొల్పే ఎటువంటి ఆయుధములను వాడరాదన్నారు. ప్రజలకు ఇబ్బంది, చిరాకు కలిగించేందుకు దారితీసే పబ్లిక్ మీటింగ్‌లను, జనసమూహం ప్రోగు అవుట వంటివి నిషేధమన్నారు. రాళ్ళను జమ చేయుట, ధరించి సంచరించుట వంటివి నిషేధం. లౌడ్ స్పీకర్ లు, డీజేలు వంటివి కూడా ఈ సమయంలో నిషేధము. నియమాలు ఎవరైనా ఉల్లంఘించిన 30 పోలీస్ యాక్టు 1861 కింద శిక్షార్హులని ఎస్పీ పేర్కొన్నారు.

'ఆపదలో ఉన్న పేదలందరికీ అండగా ఉంటా'

నవతెలంగాణ - మిడ్జిల్



ఆపదలో ఉన్న పేదలందరికీ అండగా ఉండడానికి ఎల్లప్పుడు ఆపదలో ఉన్న ప్రజలందరికీ అండగా ఉంటానని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గడ్డల విజయ్ కుమార్ తెలిపారు. మండలంలోని వాడ్యాల్ గ్రామానికి చెందిన అహ్మద్ హుసేన్ భార్యతిరుమని దాస్ సత్యమ్మ శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాలతో గ్రామస్తులతో సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ మండల నాయకులు గడ్డల విజయ్ కుమార్ గ్రామ నాయకులతో కలిసి మృతుల కుటుంబాలను పరామర్శ ధైర్యం చెప్పారు. కుటుంబ సభ్యులను కూలిపోవడం చాలా బాధాకరమని వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. పేద కుటుంబాలకు అండగా ఉండాలనే ఉద్దేశ్యంతో మృతుల కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరి రూ.5,000/- చొప్పున 10,000/ రూపాయలు ఆర్థిక సాయాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీలో నాయకులతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో వాడ్యాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాధారం మల్లయ్య,ఆకుల బురనుద్దీన్, సత్తార్,ఆకుల బాషు,అయిలు సాయిలుగౌడ్, జహీర్,గజ్జల బీమయ్య, నసీర్, ఖాజా, రషీద్, మాసమ్ బాబా,మంగళి రమేష్, మాదారం బస్వరాజ్, బీర్ల రాములు,పాలబూత్ తిరుపతయ్య, రహీం,గడ్డల సాయికుమార్, రామాచారి జహీర్,గోస్కె శ్రీనివాసులు, చాకలి నరేష్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

జడ్చర్ల ప్రజల విజయం

2.10 ఎకరాల భూమి ప్రభుత్వ పరం

నవతెలంగాణ -జడ్చర్ల

జడ్చర్ల మొట్టమొదటి ఎమ్మెల్యే జడ్చర్ల గాంధీగా పిలవబడే కొత్త కేశవులు జడ్చర్ల భవిష్యత్తు అవసరాల కొరకు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు నిర్మాణం కొరకు తన సొంత పట్టాభూమి 2.10 గుంటలను జడ్చర్ల పట్టణ శివారులోని సర్వేనెంబర్ 138 లో 1965 సంవత్సరంలో భూదాన్ యజ్ఞ బోర్డుకి దానంగా ఇవ్వడం జరిగింది అప్పటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూధాన్ కార్యక్రమంలో భాగంగా, భూదాన్ యజ్ఞ బోర్డు ఇట్టి భూమిని వ్యవసాయం చేసుకొని జీవనం కొనసాగించుకోమని కావేరమ్మపేటకు చెందిన పోతిరెడ్డిపల్లి రాములు కుటుంబానికి అసైన్మెంట్ ద్వారా ఇవ్వడం జరిగింది, ఇట్టి భూమిని అనుభవించవచ్చు కానీ అమ్ముకోవడానికి హక్కు ఉండదు, జడ్చర్ల కు చెందిన కొందరు 2024 ఏప్రిల్ లో చట్టానికి వ్యతిరేకంగా ఇట్టి భూదాన్ భూమికి NOC తెచ్చుకొని ఇట్టి సర్వే నెంబర్ లో భూదాన్ భూమి లేదు తెచ్చి ఇతరుల పేరుపైన దొంగతనంగా రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది, రిజిస్ట్రేషన్ చేసిన తర్వాత అదే రోజు ఇట్టి భూమిని నాల కన్వర్షన్ కూడా చేయడం జరిగింది, అదే సర్వే నంబర్ లోని మిగతా పట్టా 14.22 ఎకరాల భూమి ప్రొహిబిటెడ్ లో పడడంతో అట్టిపట్టాదారులు కోర్టుని అప్రోచ్ కాగా కోర్టు ఇట్టి భూమిని అసైన్మెంట్ దారులు registered sale deed ద్వారా ఇతరులకు అమ్మినందుకు వారి హక్కులను రద్దు చేస్తూ ఇట్టి భూదాన్ భూమిని వెంటనే జిల్లా కలెక్టర్, తహసీల్దార్‌ని ఫిజికల్ పొజిషన్ ని హ్యాండోవర్ చేసుకొని రెవెన్యూ రికార్డులలో ఇట్టి భూమిని పట్టా భూమిగా తొలగించి ప్రభుత్వ భూధాన్ భూమిగా నమోదు నమోదు చేయమని ఆదేశాలు ఇచ్చారు. జడ్చర్ల లో ప్రభుత్వ అవసరాలకు ఇట్టి భూమిని వాడుకోమని స్పష్టమైన తీర్పును ఇవ్వడం జరిగింది. అన్యాక్రాంతమైన భూధాన్ పొలాన్ని ఒక్క గుంట ప్రభుత్వ భూమిలేని జడ్చర్ల మండల కేంద్రానికి తిరిగి వచ్చే విధంగా చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వకంగా ధన్యవాదాలు ఏడుకోట్ల భూమిని శనివారం ప్రభుత్వ పరం చేయడం గొప్ప విషయ మన్నారు. జిల్లా కలెక్టర్ తహసీల్దార్ జడ్చర్ల వెంటనే ఇట్టి భూమిని ప్రభుత్వ అధీనంలోకి తీసుకొని ప్రభుత్వ భూమి బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.


జడ్చర్ల టౌన్ సీఐని కలిసిన క్రిష్టారం గోపాల్ రెడ్డి

నవతెలంగాణ - జడ్చర్ల

జడ్చర్ల మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కిష్టారం గోపాల్ రెడ్డి శనివారం జడ్చర్ల పట్టణ సీఐ కమలాకర్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామంలో శాంతి భద్రతల గురించి చర్చించుకున్నారు. అనంతరం సీఐ మాట్లాడుతూ గ్రామ శాంతి భద్రత విషయంలో ఎలాంటి సహయ సహకారాలు కావలసిన తన దృష్టికి తీసుకురావాలన్నారు

బీసీల గురించి మాట్లాడే హక్కు ఎమ్మెల్సీ కవితకు లేదు..

నవతెలంగాణ -మహబూబ్ నగర్



బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బీసీల గురించి మాట్లాడడం, బీసీలకు 46 శాతం రిజర్వేషన్ కల్పించాలని మాట్లాడే నైతిక హక్కు ఆమెకు లేదని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ విమర్శించారు. శనివారం జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు గుర్తుకురాని బీసీలు శనివారం గుర్తుకు వస్తున్నారన్నారు.అధికారానికి దూరమై ఒక సంవత్సరం గడిచిన సందర్భంలో మళ్ళీ అధికారంలోకి రావడానికి బీసీల బాట పట్టడం సిగ్గుచేటన్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపా ధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, నాయి బ్రాహ్మణ సంఘ పట్టణ అధ్యక్షుడు అశ్విని సత్యం, బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ సత్యనారాయణ సాగర్, బీసీ సమాజ్ దేవరకద్ర నియోజకవర్గ కన్వీనర్ బి.శేఖర్, బీసీ సమాజ్ మహబూబ్ నగర్ పట్టణ కో కన్వీనర్ విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

నర్సరీలలో త్వరగా మొక్కలు పెంచాలి

నవతెలంగాణ నవాబ్ పేట

నర్సరీలలో మొక్కలను త్వరగా పెంచేందుకు సిద్ధం చేయాలని ఎంపీడీవో జయరాం నాయక్ ,ఏపీఓ జ్యోతి కలిసి చిన్న మేగ్య తాండా, కొండాపూర్ హజిలాపూర్ రాంసింగ్ తాండాలో గ్రామాలలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటేందుకు ఏర్పాటు చేసిన బెడ్లను క్యాటిల్ షెడ్లు, ఉపాధి హామీ పథకం ద్వారా పనిచేసే కూలీలకు సరైన సమయంలో డబ్బులు జమ అవుతుందా అని ఆరా తీసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీలో ఏర్పాటు చేసిన మొక్కల పెంచేందుకు బెడ్లను పరిశీలించారు .సకాలంలో మొక్కలు పెరిగితేనే వచ్చే వానకాలం సీజన్లో మొక్కలు నాటేందుకు త్వరగా పెరుగుతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో టీఏ శివ పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు ఉన్నారు.

పాఠశాల అభివృద్ధికి నిధులు ఖర్చు చేయండి: కలెక్టర్

నవ తెలంగాణ-మహబూబ్‌నగర్




సమగ్ర శిక్ష ప్రాజెక్టు, పి.ఎం.శ్రీ ద్వారా జిల్లాల్లోని పాఠశాలలకు మంజూరైన నిధులను ఖర్చు చేసి వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో సమగ్ర శిక్ష ప్రాజెక్టు, పిఎంశ్రీ ద్వారా మంజూరైన నిధుల వినియోగం, ఎస్ఎస్‌సి. పరీక్షలకు విద్యార్థుల సన్నద్ధం,తదితర విషయాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష ప్రాజెక్ట్, పి.ఎం.శ్రీ ద్వారా 2024-25 సంవత్సరం కుపాఠశాల నిర్వహణ, పాఠశా లల భద్రత,ఆత్మ రక్షణ, యువ, పర్యావరణ క్లబ్ లు,నిర్మాణ పనులకు పనుల కోసం మంజూరైన నిధులను ఖర్చు చేసి వినియోగించాలని ఆమె ఆదేశించారు అదేవిధంగా ఎస్.ఎస్.సి పబ్లిక్ పరీక్షలు సంబంధించి విద్యార్థిని, విద్యార్థులను సన్నద్ధం చేసేలా విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ నిర్వహించాలన్నారు వేసవికాలంలో తాగు నీటి కొరత లేకుండా ,టాయిలెట్స్ ఉపయోగం ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,డిఈఓ ప్రవీణ్ కుమార్,కేజీబీవీ ఏ.ఎం.ఓ శ్రీనివాస్,పరీక్ష విభాగం అసిస్టెంట్ కమిషనర్ కరుణాకర్ లు పాల్గొన్నారు.

నేడు వనపర్తికి సీఎం రాక

- పలు అభివృద్ధి పనులకు శిలాఫలకాలు ఆవిష్కరణ
- సంక్షేమ పథకాలపై బరోసా ఇస్తాని ఆశలు

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



రాష్ట్రముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నేడు వనపర్తి జిల్లాలో జరిగే పలు అభివృద్ధి పనులకు ఆయన శిలాఫలకాలను ఆవిష్కరించ నున్నారు. సంక్షేమ పథకాలను మరింత వేగవంతం చేస్తారని జిల్లా ప్రజలు ఆశిస్తున్నారు. కేడీఆర్ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో జరిగే బహిరంగ సభలో ఆయన ప్రసంగించే అవకాశా లున్నాయి. ప్రజాపాలన ప్రగతిబాట కార్యక్రమంలో పాల్గొని మహి ళలు,వివిధ రంగాలకు చెందిన యువతతో ఆయన మాట్లాడ నున్నారు.ముందుగా వెంకటేశ్వర దేవాలయం సందర్శన తర్వాత దేవాలయ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేస్తారు. ఆతర్వాత ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నందు పలు అభివృద్ధి పథకాలకు ఆయన భూమి పూజ చేయనున్నారు. కేడీఆర్ పాలిటెక్నిక్ మైదానం నందు లబ్ధిదారులకు పథకాలను పంపిణీ చేయనున్నారు. ఇంది రమ్మ మహిళా శక్తి, రేవంతన్న బరోసా పథకాన్ని నేడే ప్రారంభం చేయనున్నారు. రాష్ట్ర మైనార్టీ కార్పోరేషన్ ద్వారా మైనార్టీ మహిళా లబ్ధిదారులకు కుట్టుమిషన్లు, లోన్ మేళా ద్వారా లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేయ నున్నారు. జాబ్‌మేళాలలో నిరు ద్యోగులకు ఉద్యోగ పత్రాలు అందజేస్తారు. అనంతరం బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తారు.

రేవంత్‌వైపు జిల్లా ప్రజల చూపు : జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులు, మహిళలు, వ్యవసాయ కూలీలు సీఎం రేవంత్‌రెడ్డి వైపు చూస్తున్నారు. ఎన్నికలకు ముందు ఉన్నత చదువులు చదివి ఉద్యోగం లేకుండా ఉండే యువ తకు నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. అధికారంలోకి వచ్చి 15 నెలలు పూర్తయినా.. ఇప్పటికీ భృతి ఇవ్వలేదు. ఇక మహి ళలకు రూ. 2500 ఇస్తామని చెప్పారు.బాలికలకు స్కూటీ,ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. ఇక ఇచ్చిన ఆరు గ్యారంటీలలోనూ.. పాక్షికంగానే అమలు అయ్యాయి. రుణమాఫీ పాక్షికం గానే అమలు అయ్యాయి. నేడు వనపర్తిలో జరిగే బహిరంగ సభలో పథకాలపై ప్రకటన చేస్తారని పలువురు లబ్ధిదారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. వచ్చే రాష్ట్ర బడ్జెట్‌లోనైనా ప్రాధాన్యత రంగాలకు అధిక నిధులు కేటాయిస్తారని దళిత సామాజిక రంగాల వారికి చేయూత ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటారని ఆశ పడుతున్నారు.

మాది ప్రజా పాలన ప్రజలకు మా వైపు ఉన్నారు

పదేళ్ల తర్వాత తెలంగాణలో ప్రజాప్రభుత్వం ఏర్పడింది. ప్రజలిచ్చిన అధికారంలో మేము ఉన్నాం. ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తాం. నేడు వనపర్తికి సీఎం రాబోతున్నారు. సుమారు రెండువేల కోట్ల అభివృద్ధి పనులకు ఆయన శిలాఫలకాలు వేస్తారు. మేము పాలకులం కాదు సామాజిక సేవకులం. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు కదులుతాం.

కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి ఎమ్మెల్యే, నాగర్‌కర్నూల్

సదరం ధ్రువపత్రాల కోసం దరఖాస్తు కోసం ప్రత్యేక పోర్టల్ : రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ సీఈఓ

నవతెలంగాణ- మహబూబ్ నగర్



సదరం గుర్తింపు కార్డు కొరకు యూడీఐడీ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ సీఈఓ దివ్య దేవరాజన్ తెలిపారు. శనివారం సదరం క్యాంపులు, ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డులు, సోలార్ ప్లాంట్ల ఏర్పాటుపై జిల్లా కలెక్టర్లు, డీఆర్డీఓ, డిడబ్ల్యుఓ, డిసిహెచ్ఎస్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ లతో సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా సెర్ప్ సీఈఓ మాట్లాడుతూ... సదరం ధ్రువీకరణ పత్రాల కోసం యూడీఐడీ పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా దివ్యాంగులకు అవగాహన కల్పించా లన్నారు. గతంలో సదరం ధ్రువీకరణ పత్రం కోసం మీసేవ, విఎల్ఇ కేంద్రాలను ఆశ్రయించేవారని, ఇప్పుడు వీటితోపాటు యూడీఐడీ పోర్టల్ , స్వంత మొబైల్ ద్వారా కూడా రిజిస్ట్రేషన్,స్లాట్లు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. క్యాంపుల వివరాలు కూడా సందేశం (మెసేజ్) ద్వారా తెలియజేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ ప్రక్రియను మార్చి, 2025 మాసం నుండి అమల్లోకి తీసుకు రావడం జరిగిందన్నారు. 21 రకాల వైకల్యం కలిగిన వారు యూడీఐడీ (యూనిక్ డిజాబ్లిటీ ఐడి) కార్డును పొందవచ్చని ఆమె తెలిపారు. సదరం కార్డును కూడా పోస్టల్ ద్వారా అభ్యర్థులకు చేం 'వేయడం జరుగుతుందన్నారు. గతంలో సదరం ధ్రువీకరణ పత్రం కలిగి ఉన్నవారు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. వారికి ప్రస్తుతం ప్రభుత్వపరంగా అందుతున్న పథకాలు వర్తిస్తాయని ఆమె పేర్కొన్నారు. దివ్యాంగులు ఎలాంటి అపోహలకు గురికాకుండా వారికి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో సదరం క్యాంపులను నిర్వహించేందుకు 38 మెడికల్ బోర్డులను గుర్తిం చడం జరిగిందని ఆమె తెలిపారు. సదరం క్యాంప్ నిర్వహించే సందర్భాల్లో దివ్యాంగులకు అసౌకర్యం కలుగకుండా మౌలిక సదుపాయాలు కల్పించేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచిం చారు. ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డు నిమిత్తం రిజిస్ట్రేషన్ చేసుకునే విధానంపై మీసేవ నిర్వాహ కులకు శిక్షణను ఇవ్వాలని సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ అధికారులకు సూచించారు. కలెక్టరేట్ నుండి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,డి అర్‌డిఓ నర్సింహులు, జిల్లా సంక్షేమ అధికారిణి జరీనా బేగం, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి తెలంగాణా ప్రభుత్వం కృషి

- తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ -ఒబెదుల్ల కొత్వాల్

నవతెలంగాణ- మహబూబ్ నగర్



తెలంగాణ రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబెద్దుల కొత్వాల్ అన్నారు.. శనివారం అక్బర్ సన్స్ సహాయ పౌండేషన ఆధ్వర్యంలో టైలరింగ్ సర్టిఫికెట్ పంపిణీ కార్యక్రమంఅల్మాస్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఒబేదుల్ల కొత్వాల్ మాట్లాడుతూ, అక్బర్ అండ్ సన్స్ హెల్పింగ్ ఫౌండేషన్ నిర్వకులను, శిక్షణ పూర్తి చేసుకున్న మహిళల ందరినీ అభినందించారు. అభినంది ంచారు. మహిళలకు శిక్షణ ఇచ్చి తద్వారా మహిళలకు ఉపాధి, ఆర్థిక అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. విద్యావంతులు, నిరుద్యోగ మైనారిటీల కోసం నైపుణ్యాభివృద్ధి శిక్షణలను అమలు చేస్తుందని, తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో నివసిస్తున్న వారి అభ్యున్నతి , సంక్షేమం కోసం పని చేస్తుందని తెలిపారు. మైనార్టీల సంక్షేమానికి తెలంగాణా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. యువతకు మహిళలకు స్కిల్ డెవల ప్మెంట్ కార్యక్రమాలు నిర్వహించి ఉపాధి కల్పనకు శ్రీకారం చుడుతుం దన్నారు. విద్యావంతు లైన నిరుద్యోగ మైనారిటీల కోసం నైపుణ్యాభివృద్ధి శిక్షణలను అమలు చేస్తాం దన్నారు. శిక్షణ పూర్తయిన తర్వాత ఉద్యోగాలు కల్పించ నున్నట్లు తెలిపారు. వనపర్తి జిల్లాలో రేపు (ఆదివారం) గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, కుట్టు యంత్రాల పంపిణీ కార్యక మాన్ని మొదటి విడతలో భాగంగా 10,490 పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రెండో విడతలో రాష్ట్ర వ్యాప్తంగా 31,740 కుట్టు మిషన్లు పంపిణీ చేస్తామని వెల్లడి ంచారు. కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ బి అనిత మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు సత్తూర్ చంద్రకుమార్ గౌడ్,జిల్లా మైనారిటీ చైర్మన్ ఫయాజ్, హాది గారు,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అవేజ్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్ అలి,జహీర్, తఖి ,సదతుల్ల, షా ఫైసల్ పాల్గొన్నారు.

భారతీయ సంస్కృతి , సాంప్రదాయాల పై శాస్త్రీయత ఎన్టీఆర్ విద్యార్థుల విశ్లేషణ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళ డిగ్రీ అండ్ పీజీ అటానమస్ కళాశాలలో జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శనివారం భారతీయ వారసత్వం , సంస్కృతికి సంబంధించి సాంప్రదాయాల వెనుక ఉన్న శాస్త్రీయతపై లైఫ్ సైన్సెస్ విద్యార్థినిలే వక్తలుగా ప్రసంగిస్తూ శాస్త్రీయ కారణాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమాన్ని వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మ అనురాధ అమీనా ముంతాజ్ జహాన్ సమక్షంలో పూజా కార్యక్రమం అనంతరం మాట్లాడుతూ ఒకరికొకరు అరచేతులను జోడిస్తూ నమస్కారం చెప్పే సాంప్ర దాయం, కాళీ రెండవ వేలుకు మెట్టెలు ధరించడం, రాగి మానవ శరీరానికి చాలా ఉపయో గకరమైన లోహం నదిలో నాణ్యాలు విసరడం ఒక మార్గం, నుదుటిపై రెండు కన్నుబొమ్మల మధ్య కుంకుమ లో మెర్క్యూరీ ఉంటుంది ఏకాగ్రతను నియంత్రి స్తుందన్నారు. గుడిలోకి వెళ్లే ముందు గంటను ఎందుకు మోగించాలి వంటి వాటిపై శాస్త్రీయ కారణాలను తెలపడం జరిగింది. నజీమా మాట్లా డుతూ ఉత్తరం వైపు తలపెట్టి ఎందుకు నిద్రించ కూడదు, చెవులను ఎందుకు కుట్టించుకుంటారు, తినేముందు ప్రారంభంలో మాసాలతో,చివరలో తీపితో ఎందుకు ముగిస్తారు, చేతులు పాదాలకు మెహందీ ఎందుకు అప్లై చేస్తారు, కూర్చునే ఎందుకు తినాలనే వాటిపై శాస్త్రీయ కారణాలను తెలిపింది. అనంతరం గాయత్రి మాట్లాడుతూ సూర్య నమస్కా రాలు ఎందుకు చేయాలన్నారు. బ్రాహ్మణుల తలపై పిలక జుట్టు లాగా ఎందుకు ఉంటుంది, ఉపవాసం ఎందుకు ఉంటాం, పాదాలకు తాకి మొక్కడం వెనుక శాస్త్రీయ రహస్యాలను వివరిం చారు.ఈ కార్యక్ర మాన్ని ఉద్దేశించి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మ అనురాధ మాట్లాడుతూ రామన్ ఎఫెక్ట్ పేరుతో 1928 ఫిబ్రవరి 28న సివి రామన్ తన పరిశోధనలను ప్రతిపాదించారు ఆరోజును గుర్తు చేసుకుంటూ దేశ ప్రజలలో వైజ్ఞానిక స్ఫూర్తిని నింపడానికి అదే ఫిబ్రవరి 28న వైజ్ఞానిక దినంగా జరుపుకుంటున్నాం అదే స్ఫూర్తిని జంతుశాస్త్ర విభాగానికి చెందిన లైఫ్ సైన్సెస్ విద్యార్థులు మన భారతీయ సంస్కృతి సాంప్రదాయాల వెనుక ఉన్న శాస్త్రీయ కారణాలను చాలా చక్కగా వివరించడం జరిగిందని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో లో ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ జె శ్రీదేవి, పీజి కోఆర్డినేటర్ డాక్టర్ ఎం ప్రవీణ్ కుమార్, జంతు శాస్త్ర అధ్యాపకులైన నసీం భాను, బి శ్రీలత, వెంకట రమణమూర్తి, మల్లేష్ పాల్గొన్నారు.

మాదిగ అమరవీల త్యాగాలు మరువలేనివి

నవతెలంగాణ- మిడ్జిల్

ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగ అమరవీరుల త్యాగం మరువలేనిదని అని అమరుల త్యాగ ఫలితమే ఎస్సీ వర్గీకరణ సాధిస్తున్నామని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి టైగర్ జంగయ్య మాదిగ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పడిగళ్ళ సురేష్ మాదిగ ఆధ్వర్యంలో వర్గీకరణ కోసం అసువులు బాసిన మాదిగ అమరవీళ్ల చిత్రపటాలకు పూలమాలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో టైగర్ జంగయ్య,సినియర్ నాయకులు బరిగెలా బాలయ్య, గణేష్ మాదిగ, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బరిగేలా బుచ్చయ్య, రవీంద్ర, బరిగెల సురేష్, బద్రి, ప్రశాంత్, అంజి, రాము,వెంకటేష్, చందు, మహేష్, రాజు, పాల్గొన్నారు.

జడ్చర్ల :జడ్చర్ల నియోజకవర్గ కేంద్రంలోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు ఎస్సీ వర్గీకరణ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడిన వివిధ సందర్భాలను గుర్తు చేసుకొని వారి త్యాగాలను అమరవీరుల చిత్రపటాలకు స్మరించు కున్నారు. కార్యక్రమం లో ఎమ్మార్పిఎస్, ఎమ్మెస్పీ ఉమ్మడి జిల్లా ఇంచార్జి టైగర్ జంగయ్య మాదిగ,ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ డి.కృష్ణయ్య మాదిగ..సీనియర్ నాయకులు కొంగళి నాగరాజు మాదిగ,కరాటే శ్రీను మాదిగ జిల్లాలిలిఅధికార ప్రతినిధి వినోద్ మాదిగ జిల్లా కార్యదర్శి వాడ్యాలా శివ మాదిగ మండల అధ్యక్షులు కందూరి యాదయ్య మాదిగ, టౌన్ అధ్యక్షులు దేపల్లి రాజేష్ మాదిగ ,ప్రధాన కార్యదర్శి గంగాపూర్ చెన్నకేశవులు మాదిగ,సీనియర్ నాయకులు బృందం గోపాల్ మాదిగ,లింగంపేట్ భీమ్ రాజ్ మాదిగ,కొంగళి సత్యం మాదిగ,కొంగళి నరేందర్ మాదిగ,ప్రభు మాదిగ,కాశీం మాదిగ,కోడ్గల్ రమేష్ మాదిగ,గొల్లపల్లి యాదయ్య మాదిగ,గణేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

బాలయ్య భూమి అమలయ్యే వరకు కోర్టులో వాదిస్తా.

- హైకోర్టు న్యాయవాది గోపాల్ యాదవ్.
- నా పట్టా భూమి విషయంలో మోసం చేసారు: వడ్డే బాలయ్య

నవాబ్ పేట : మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన వడ్డే బాలయ్య భూమిని రెవెన్యూ రికార్డులు తారుమారు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని వెంటనే బాలయ్య భూమిని తిరిగి రెవెన్యూ రికార్డులలో అమలు చేయాలని హైకోర్టులో రిట్ పిటిషన్ వేయడం జరిగిందని బాలయ్య భూమి అమలు అయ్యే వరకు కోర్టులో వాదిస్తానని శనివారం తాసిల్దార్ కార్యాలయం ముందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో హైకోర్టు న్యాయవాది గోపాల్ యాదవ్ మాట్లాడారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని మల్కా పూర్ గ్రామానికి చెందిన బాలయ్య 1998 సంవత్సరంలో ఎకరా 30 గుంటలో భూమిని మల్కాపూర్ గ్రామానికి చెందిన మహిపాల్ రెడ్డి అనే వ్యక్తితో కొనుగోలు చేసిండు ఆ తర్వాత రెవెన్యూ రికార్డులలో అమలు చేసుకొని పాత పాస్ పుస్తకం కూడా అమలై పాస్ పుస్తకం కూడా వచ్చింది అయితే 2018 -19 సంవత్సరంలో ఎల్ ఆర్ యు పి అమల్లో భాగంగా ఆనాటి తహల్దార్ గిర్దవార్ వీఆర్వోలు కలిసి ఎల్ఆర్‌యుపి లో నమోదు చేయకుండా బాలయ్యకు అమ్మిన భూమిని తిరిగి మహిపాల్ రెడ్డి పేరు మీద తిరిగి అమలు చేసి ఉంచారన్నారు. ఆ తర్వాత మరో వ్యక్తి పేరు మీద మహిపాల్ రెడ్డి పట్టా చేశారు పాస్ పుస్తకాల చట్టం 1971 1989 ఆర్ ఓ ఆర్ యాక్ట్ పాటించలేదు. తీరా చూస్తే మైపాల్ రెడ్డి అనే వ్యక్తికి అమ్ముడుపోయినట్లు అధికారులు అవినీతికి పాల్పడినట్లు తెలిసింది.బాలయ్యకు ప్రాథమిక హక్కులను,మానవాక్కులను, చట్టపరమైన హక్కులను జీవించే హక్కులను రాజ్యాంగంలో ఉన్న 21 ఆర్టికల్ హక్కులను కోల్పోయాడు అని తెలిసింది. ఈ విషయంపై కొన్ని రోజులుగా కోర్టులో కేసును నడుస్తుందని హై కోర్టు బాలయ్యకు అనుకూలంగా రికార్డు అమలు చేయాలని రెవెన్యూ ప్రిన్సిపాల్ సెక్రెటరీకి, జిల్లా కలెక్టర్‌కు,ఆర్డిఓ కు తహసిల్దార్ కు నోటీసులు పంపడం జరిగింది అన్నారు. వెంటనే అధికారులు రిపోర్ట్ పంపి బాలయ్య భూమి రికార్డులలో అమలు చేసేందుకు కృషి చేయాలని సూచించారు.

IN THE COURT OF THE HON'BLE DISTRICT JUDGE
AT: MAHABUB NAGAR
G.W.O.P. No. 2 OF 2025

BETWEEN:
Smt. Maddur Pavani W/o Late Maddur Karunakar Reddy Age; 44 years, Occ; House Hold, R/o H.No.2-51, Pothulamadugu Village of Bhoothpur Mandal,Mahabubnagar,District.

... PETITIONER

AND

All concerned.

... RESPONDENT

NOTICE

To,
All concern
Take notice that the above GWOP filed by the petitioner to appoint the petitioner as guardian for the minor child namely Maddur Varshith Reddy S/o Late Maddur Karunakar Reddy, Age;15 years, Occ; Student, R/o H.No.2-51, Pothulamadugu Village of Bhoothpur Mandal, Mahabubnagar District and permit the petitioner to sell the petition schedule properties A to J and to represent in the Mortgage property i.e Petition Schedule property K, for providing better education, meet day to day expenses and also for well being of minor child alone herein and it is posted on 20-03-2025 for appearance of any person interested to oppose either in person or through counsel, duly instructed, incase failed to appear before this Hon'ble court on 20-03-2025 at 10:30 A.M. the petition will decided on merits.

SCHEDULE OF PROPERTIES

SCHEDULE "A" PROPERTY

All that Plot No.2 in Sy.No.118ఇ to an extent of 300 Sq.Yards situated at Pothulamadugu Village of Bhoothpur Mandal, Mahabubnagar District.
Bounded as under:
East: 20" feet wide Road, North; Plot No.3, West: Others land , South: Plot No.1

SCHEDULE "B" PROPERTY

All that Plot No.5 in Sy.No.118ఇ to an extent of 299 Sq.Yards situated at Pothulamadugu Village of Bhoothpur Mandal, Mahabubnagar District,
Bounded as under:
East: 20" feet wide Road, North; Plot No.6
West: Others land, South: Plot No.4

SCHEDULE "C" PROPERTY

All that Plot No.8 an extent of 301 Sq. Yards, Plot No.9 an extent of 280 Sq. Yards, plot No.10 to an extent of 253 Sq. Yards total an extent of 834 Sq. Yards in Sy. No.118ఇ situated at Pothulamadugu Village of Bhoothpur Mandal, Mahabubnagar District,
Boundaries for Plot No. 8 and 9 as under:
East: 20" feet wide Road, North; Plot No.10
West: Others land, South: Plot No.7
Boundaries for Plot No. 10 as under:
East: Others land, West: Others land
North; Others land, South: 20" feet wide Road

SCHEDULE "D" PROPERTY

All that the land in Sy.No.103/రుఅ to an extent of Ac.0-25 gts situated at Sankalamadi Village of Moosapet Mandal, Mahabubnagar District,
Bounded as under:
East: Land of Gandla Lingam and others West: Land of Mangali Venkatesh and others North; Land of Konda Jagadishwar
South: 20" feet wide Road and land of Sathish Goud

SCHEDULE "E" PROPERTY

All that the land in Sy.No.650/అ5 to an extent of Ac.0-12 gts situated at Rayagiri Village of Bhongiri Mandal, Yadadri Bhuvanagiri District,
Bounded as under:
East: Land of Raghava Reddy West: Land of Janardhan Reddy
North; Land of Mekala Parvathalu and others, South: 60" feet wide Road

SCHEDULE "F" PROPERTY

All that the land in Sy.No.650/అ4 to an extent of Ac.0-12 gts situated at Rayagiri Village of Bhongiri Mandal, Yadadri Bhuvanagiri District,
Bounded as under:
East: Land of Raghava Reddy, West: Land of Janardhan Reddy
North; Land of Mekala Parvathalu and others, South: 60" feet wide Road

SCHEDULE "G" PROPERTY

All that the Plot No.1, an extent of 320.36 Sq. Yards, Plot No.2 an extent of 229.30 Sq. Yards, plot No.6 to an extent of 177.01 Sq. Yards, plot No.7 to an extent of 264.12 Sq. Yards, plot No.8 to an extent of 235.87 Sq. Yards total an extent of 1226.66 Sq.Yards in Sy.Nos.130ఈ, 130రు, 130ఆ and 130ఊ situated at Annasagar Village, Ravulapally Shivar of Bhoothpur Mandal,Mahabubnagar District,
Boundaries for Plot No.1 as under:
East: 33" Feet wide Road, North; Road
West: Plot No.2, South: Plot No.8
Boundaries for Plot No.2 as under:
East: Plot No.1 North; Road
West: Plot No.3 South: Plot No.7
Boundaries for Plot No.6 as under:
East: Plot No.7, West: Plot No.5
North; Plot No.3 and 4, South: 33" Feet wide Road
Boundaries for Plot No.7 as under:
East: Plot No.8, North; Plot No.2 and 3
West: Plot No.6, South: 33" Feet wide Road
Boundaries for Plot No.8 as under:
East: 33" Feet wide Road, North; Plot No.1
West: Plot No.7, South: 33" Feet wide Road

SCHEDULE "H" PROPERTY

All that the land in Sy.No.103/రుఅ/2 to an extent of Ac.0-25 gts situated at Sankalamadi Village of Moosapet Mandal, Mahabubnagar District,
Bounded as under:
East: Land of Gandla Lingam and others, West: Land of Mangali Venkatesh and others
North; Land of Bushan and others, South: Land of Yellannagari Harish Kumar Reddy

SCHEDULE "I" PROPERTY

All that the Plot No.3 in Sy.No.157/E &157/EE to an extent of 400 Sq.Yards situated in the layout Known as DREAM PLAZA at Macharam Village of Jadcherla Mandal, Mahabubnagar District,
Bounded as under:
East: 33" Feet wide Road North; Plot No.14
West: Plot No.2 South: 60" Feet wide Road to Polepally

SCHEDULE "J" PROPERTY

All that the Plot No.14 in Sy.No.157/E &157/EE to an extent of 266.66 Sq.Yards situated in the layout Known as DREAM PLAZA at Macharam Village of Jadcherla Mandal, Mahabubnagar District,
Bounded as under:
East: 33" Feet wide Road North; 33" Feet wide Road
West: Plot No.15 South: Plot No.3

SCHEDULE "K" PROPERTY

All that the Plot Nos.26,27,28,29 and 30 in Sy.No.103/రుఅ/1/1/2, 103/రుఅ/2/2, 103/రుఅ/1/1/1, 103/రుఅ/1/2 total an extent of 993.65 Sq. Yards situated at sankalamadi Revenue village of Moosapet Mandal, MahabubnagarDistrict.
Bounded as under:
East: Prop.33" Feet Wide Road North; Others land
West: Others land South: Plot No.31

"By the order of the Hon'ble court"

Sd/-
M.A. Malik Shakir,
M.Venkatesh,
Uma Shankar Agarwal,
K.Sai Prasad Reddy,
Advocates
Jadcherla, Mahabubnagar
Cell:9985637759.

బీసి పొలిటికల్ మహిళా జిల్లా కన్వీనర్‌గా స్వప్న యాదవ్

- నియామక పత్రం అందించిన రాచాల యుగేందర్ గౌడ్



నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలంలోని గోపన్ పేట గ్రామానికి చెందిన స్వప్న యాదవ్ బీసీ పొలిటికల్ జేఏసీ వనపర్తి జిల్లా మహిళా కన్వీనర్ గా ఎంపికైంది. పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగేందర్ గౌడ్ ఆమెకు నియామక పత్రాన్ని అందించి మాట్లాడారు. వనపర్తి జిల్లాలోని అన్ని మండలాలలో కమిటీలు వేసి మహిళలను చైతన్యం చేయాలని వెల్లడించారు. అనంతరం నూతనంగా ఎంపికైన స్వప్న యాదవ్ మాట్లాడుతూ... నమ్మకం నుంచి పదవి అప్పగించిన రాచాల యుగేందర్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపారు.బిసి రాజ్యాధికారం లక్ష్యంగా పోరాటం చేయాలని సూచించారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య, జిల్లా ఉపాధ్యక్షులు గూడూష, జిల్లా కార్యదర్శి బత్తుల జితేంద్ర గౌడ్, మదనాపురం మండల అధ్యక్షులు మహేందర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

"ఎల్ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోండి"

- మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి

నవతెలంగాణ- పెబ్బేరు

పట్టణ ప్రజలు ఎల్ఆర్ఎస్ ను సద్వినియోగం చేసుకోండని మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి కోరారు. పెబ్బేరు పట్టణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా, 2020 సంవత్సరములో వెయ్యి రూపాయలు చెల్లించి ఎల్.ఆర్.ఎస్. కొరకు రిజిష్టర్ చేసుకున్న ప్లాట్లు యజమానులకు అనుమతిలేని లే అవుట్లలోని ఖాళీ ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకొనుటకు తెలంగాణ ప్రభుత్వం 2025 సం. మార్చి 31 వరకు అవకాశం కల్పించింది అన్నారు. అనుమతి లేని లే అవుట్లలో 10శాతం ప్లాట్లు రిజిస్ట్రేషన్ అయి, మిగతా కానీ, వాటిని కూడా సబ్ రిజిష్టర్ వారి కార్యాలయము నందు రిజిస్ట్రేషన్‌తో పాటు ఎల్ఆర్ఎస్. రుసుము కూడా చేల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. మార్చి 31వ తేది లోపల ఎల్.ఆర్.ఎస్. ఫీజు చెల్లించే వారికి 25శాతం రాయితీ కూడా ప్రకటించించారు. కావున, ఈ అవకాశం ప్రజలందరూ సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు పురపాలక పరిధిలోని ప్రాథమిక పాఠశాల కిష్టారెడ్డిపేటలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెన్నకేశవులు తెలిపారు. ఒక్కరోజు ఉపాధ్యాయులుగా పని చేయడం వలన విద్యార్థుల మొఖాలు ఆనందంతో వెలిగిపోయాయి. ఈ ఒక్కరోజు ఉపాధ్యాయ వృత్తిని జీవితంలో కూడ ఉపాధ్యాయులుగా ఎదగడానికి కృషి చేసి పట్టుదలతో చదివి ఉద్యోగం సాధించాలని విద్యార్థులకు చెన్నకేశవులు సూచించారూ అద్విత, హెడ్మాస్టర్ గా పురుషోత్తం, టీచర్లుగా రజిత, జ్యోతి, పల్లవి, స్వప్న, శ్రీలత, చింటూ, అరవింద్, అయేషా, సువర్ణ, ధరణి, సోమేశ్వరి, పవన్, ఆనంద్‌లు ఆయా సబ్జెక్ట్ లలో వివిధ తరగతులకు పాఠాలు బోధించారు.ఒక్కరోజు ఉపాధ్యాయులుగా చేసినందుకు ఆనందంగా ఉందని విద్యార్థులు సంతోషం వెలిబుచ్చారు.

స్థానిక సమస్యలపై ఇంటింటి సర్వే



నవతెలంగాణ- పాన్‌గల్

మండల పరిధిలోని తెల్ల రాళ్లపల్లి తండాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సీపీఐ(ఎం) గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్వేకు ముఖ్య అతిథిగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బాల్య నాయక్ పాల్గొని ప్రజల నుండి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన లో ఇందిర మైండ్ లో పింఛన్లు రేషన్ కార్డులు సంక్షేమ పథకాలు పై ప్రజలు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం చెప్పి కాగితాలకే పరిమితమైందని క్షేత్రస్థాయిలో ఆశించిన స్థాయిలో పథకాలు అమలు చేయడం లేదన్నారు. మహిళలకు ఉచిత బస్ పాస్ తప్ప అరకురాగా రైతు రుణమాఫీ రైతు భరోసా వందల యూనిట్లు ఉచిత విద్యుత్ కొంతమందికి చేయడం వల్ల అర్హులైన పేదల సంక్షేమ పథకాల కోసం కార్యాలయల చుట్టూ తిరిగి విస్కీ చెంది ఆందోళన చేస్తున్నారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం 690 మంది దరఖాస్తులు చేసుకున్నారని 140 మందికి మాత్రమే మంజూరు చేసుకున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం అర్హులైన వారికి సంక్షేమ పథకాలు మంజూరు కాకుంటే సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి బాబు నాయక్, చిట్టెమ్మ ,రవి నాయక్ పాల్గొన్నారు

రాష్ట్ర ప్రభుత్వం యూత్ డిక్లరేషన్ హామీలను నెరవేర్చాలి

నవతెలంగాణ వనపర్తి రూరల్



రాష్ట్ర ప్రభుత్వం యూత్ డిక్లరేషన్ హామీలను నెరవేర్చాలని, జిల్లాలో పరిశ్రమలను ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించాలని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డి గోపుల మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు భాగంగా యువతకు యూత్ డిక్లరేషన్ పేరుతో ఐదు హామీలను అమలు చేయాలని, ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు.జాబ్ క్యాలెండర్ ద్వారా నియామకాలు చేపడతామన్నారు.నిరుద్యోగ భృతి 4000 అందిస్తామని అన్నారే గాని ఇంతవరకు నిరుద్యోగ భృతి ఇవ్వలేదన్నారు. మాటలకే పరిమితం అయ్యారే కానీ చేతల్లో చూపడం లేదని తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారని, వారి ఆశలను అడి ఆశలు చేయకుండా ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగుల పదవీ వరమణ వయస్సు పెంచే ప్రతిపాదన చేయాలని ఉందన్నారు. దీని ద్వారా రాష్ట్రంలో ఉన్నటువంటి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు రాకుండా తీవ్రమైన అన్యాయం జరుగుతుందన్నారు. పది సంవత్సరాల నుంచి నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ప్రిపేర్ అవుతున్నారని కావున రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును పెంచాలని ప్రతిపాదనను ఉపసంహరి ంచుకోవాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వనపర్తిలో జరిగే బహిరంగ సభలో ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.

సీఎం పర్యటన సభాస్థలి ఏర్పాట్లను ఎమ్మెల్యే ,ఎంపీ పరిశీలన

నవతెలంగాణ -వనపర్తి రూరల్



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వనపర్తి పర్యటన సందర్భంగా సభాస్థలి వద్ద జరుగుతున్నటువంటి ఏర్పాట్లను వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు ఏర్పాట్లను చేయడం జరిగిందన్నారు. వనపర్తి లో జరిగే వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయడం జరుగుతుందని, వనపర్తి నియోజకవర్గం అభివృద్ధి పథంలో ఇంకా ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుందని, ముఖ్యమంత్రి మన నియోజకవర్గానికి అభివృద్ధి పనులకు సానుకూలంగా ఉన్నారని వారు తెలిపారు.

సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు బందోబస్తు

- ఎస్పీ రావుల గిరిధర్
- విధులలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు
- వెయ్యి మంది పోలీసు సిబ్బంది..







నవతెలంగాణ -వనపర్తి రూరల్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వనపర్తి పర్యటన సందర్భంగా ప్రతిష్టమైన బందోబస్తులు ఏర్పాటు చేయడం జరిగిందని వెయ్యి మంది పోలీసు సిబ్బందిని బందోబస్తుకు ఉపయోగిస్తున్నట్లు ఆయన తెలిపారు బందోబస్తు సందర్భంగా వివిధ జిల్లాల నుండి వచ్చినటువంటి అధికారులకు సిబ్బందికి జిల్లా కేంద్రంలోని నాగవరం హిందూ గార్డెన్ ఫంక్షన్ హాల్ ల జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ బందోబస్తు పై దిశా నిర్దేశం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా వెంకటేశ్వర స్వామి దేవాలయం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల పాఠశాల, ప్రభుత్వ హాస్పిటల్, కోర్టు కాంప్లెక్స్, ఐటీ టవర్స్, జడ్పీహెచ్ఎస్ పాఠశాల, కళాశాల, పెద్దమందడి రోడ్డు , వివిధ శంకుస్థాపనలు, బహిరంగ సభ సందర్భంగా ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది నిర్లక్ష్యంగా వహించకుండా ఉండాలని సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించిన కఠిన చర్యలు తప్పవని ఆయన అన్నారు. మొత్తం బద్ద బస్సులు ఏడు సెక్టార్లుగా విభజించడం జరిగిందని నలుగురు ఎస్పీలు, నలుగురు అడిషనల్ ఎస్పీ, ఎనిమిది మంది డిఎస్పీ లు, 21 సిఐలు, 68 ఎస్ఐలు, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్ 140 మంది, కానిస్టేబుల్ 420, మహిళా కానిస్టేబుళ్లు, మహిళ హెూం గార్డులు 250,స్పెషల్ పార్టీ, రోప్ పార్టీస్, బీడీ టిమ్స్, డాగ్ స్క్వాడ్, సెక్యూరిటీవింగ్, మస్తీ పార్టీల పోలీసుల సిబ్బంది మొత్తం వెయ్యి మంది పోలీసులతో పటిష్టమైనటువంటి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ఉదయం ఎనిమిది గంటలకు పోలీసు అధికారుల సిబ్బంది నీట్ నిట్ యూనిఫాంలో కేటాయించబడిన డ్యూటీలలో హాజరు కావాలని, వివిధ డిపార్ట్మెంట్లకు సంబంధించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొంటున్నందున అందరితో మర్యాదగా వ్యవహరించాలని, అధికారులందరికీ కమ్యూనికేషన్ సెట్లు ఇవ్వడం జరుగుతుందని ప్రతి ఒక్కరు జాగ్రత్తగా విధులు నిర్వహించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఆయన సూచించారు, జ్యోతి సమయంలో అప్ర మత్తంగా ఉండి చుట్టు పక్కల గమనిస్తూ అలర్ట్ గా ఉండాలని, సీఎం వెళ్లే మార్గంలో ఎలాంటి వాహనాలు నిలపకుండా డ్యూటీలో ఉన్న అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండి చూసుకోవాలని, ట్రాఫిక్ పార్కింగ్ డ్యూటీలో ఉన్న అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఎలాంటి ట్రాఫిక్ జామ్ లేకుండా చూడాలని వాహనాలను క్రమ పద్ధతిలో పెట్టించాలని రోడ్డుపైన వాహనాలు నిలబడకుండా చూడాలని ఆయన సూచించారు. బహిరంగ సభకు వచ్చే వీఐపీలకు ప్రజాప్రతినిధులకు ఆర్టీసీ బస్సు డిపో మరియు ఓల్డ్ మార్కెట్ యార్డులో పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు ఈ సమావేశంలో డిసిఆర్బి డిఎస్పి ఉమా మహేశ్వర రావు, వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు ,వనపర్తి సీఐ కృష్ణ, కొత్తకోట సిఐ రాంబాబు, ఆత్మకూరు సిఐ శివకుమార్ ,వివిధ జిల్లాల డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులందరూ యూడిఐడికలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలి





నవతెలంగాణ- వనపర్తి రూరల్

దివ్యాంగులందరూ యూడిఐడి,యూనిక్ డిజేబుల్ ఐడి కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.శనివారం దివ్యాంగులకు యూనిక్ డిజేబుల్ ఐడి అంశంపై హైదరాబాద్ నుంచి సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావే శమయ్యారు. ఈ నేపథ్యంలో జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాల యంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఇన్చార్జి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ వీసీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సెర్ప్ సీఈఓ మాట్లాడుతూ. దివ్యాంగులందరూ యూనిక్ డిజేబుల్ ఐడి కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మీసేవ ద్వారా, లేదా వ్యక్తిగతంగా యూడీఐడీ పోర్టల్ నుంచి దరఖాస్తు చేసుకొని, వైద్యుల స్లాట్ బుకింగ్ ద్వారా అసెస్మెంట్ చేయించుకుని వైకల్య శాతానికి సంబంధించిన డిజబులిటీ సర్టిఫికెట్ పొందవచ్చని చెప్పారు. యూ డి ఐ డి ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయని, ఇతర రాష్ట్రాల్లో చదువుకోవాలనుకునే వారికి ఇది ఉపయో గపడుతుందని ఆమె చెప్పారు. దివ్యాంగులకు యూడిఐడి కార్డు స్పీడ్ పోస్ట్ ద్వారా నేరుగా ఇంటి చిరునామాకు అందుతుందని సీఈఓ తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో ఏదైనా సౌకర్యం పొందాలంటే దివ్యాంగులకు యూడిఐడి కార్డు తప్పనిసరన్నారు. జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ తో సమన్వయం చేస్తూ ప్రస్తుతం అందు బాటులో ఉన్న వసతులను పరిశీలించి, నూతనంగా కావాల్సిన సదుపాయాలపై ప్రతిపాదనలు అందజేయాలని సీఈఓ కలెక్టర్లకు సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్నది అందరికీ యూడిఐడి కలిగి ఉండే విధంగా చర్యలు తీసుకో వాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న మీ-సేవా కేంద్రాల నిర్వాహ కులకు, పంచాయతీ కార్యదర్శులకు, విఓఏలకు, సీసీలకు, ఎంపీడీవోలకు, ఏడిఎంలకు యూడిఐడి దరఖాస్తుల నమోదుపై శిక్షణ అందిం చాలన్నారు. ఆసుపత్రిలో యూడిఐడీ నిర్ధారణ కోసం అవసరమైన వైద్యులు, పరికరాలు ఉండేలా చూడాలని, క్యాంపు నిర్వహణలో దివ్యాంగులకు కుర్చీలు, తాగునీరు, తదితర మౌలిక వసతులను కల్పించాలన్నారు. నూతనంగా యూడిఐడి కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రిలో స్లాట్ బుకింగ్ చేసి సమా చారం అందించాలన్నారు. నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూడిఐడి కార్డు కేటాయించాలన్నారు.ఈ సమావేశంలో జెడ్పి సీఈవో యాదయ్య, డీఆర్డీఓ ఉమాదేవి, జిల్లా సంక్షేమాధికారి సుధారాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలి

- హెల్మెట్ దారుణతో ప్రాణానికి రక్షణ
- మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ శివప్రసాద్
- ప్రేమ్ టైలర్ ఆధ్వర్యంలో హెల్మెట్ల పంపిణీ





నవతెలంగాణ- వనపర్తి

ప్రపంచ టైలర్స్ డే సందర్భంగా ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని, అలాగే టీ తాగినప్పుడు పేపర్ ప్లాస్టిక్ గ్లాసులో తాగరాదని, పేపర్ ప్లేట్లు అన్నం తినరాదని శుభకార్యాల్లో స్టీల్ ప్లేట్లలో స్టీల్ గ్లాస్ లో తాగాలని మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ శివ ప్రసాద్ అన్నారు. ప్రేమ్ టైలర్ నానమోని మన్నెం ఆధ్వర్యంలో. ప్లాస్టిక్ వాడకాన్నిని నిషేధించడం, వాహనదారుల్ను హెల్మెట్ ధరించడం పై రాజీవ్ చౌక్ లో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డి సి ఎస్ - ఆర్ ఎం ఓ. డాక్టర్ శివప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ బి శ్రీనివాస్ గౌడ్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణ, గంధం నాగరాజు, కవి జనజాల ప్లాస్టిక్ పై అవగాహన కల్పించారు. సమాజ సేవలో భాగంగా ప్రేమ్ టైలర్ నానమోని మన్నెం చేస్తున్న సేవలను ప్రజలు వినియోగించుకోవాలని డాక్టర్ శివప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు. ప్లాస్టిక్ పేపర్ గ్లాసుల్లో టీ తాగరాదని స్టీల్ గ్లాసుల్లో టి తోపాటు బిస్కెట్ ఇచ్చి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రేమ్ టైలర్ షాప్ నందు బట్టలు కుట్టించిన కస్టమర్ సి కుర్మయ్యకు మరియు పెబ్బేరు రాజుకు టైలర్స్ డే సందర్భంగా. హెల్మెట్ పంపిణీ.చేశారు. కార్యక్రమంలో టైలర్స్‌నాగరాజు, ఎండి నయీమ్. ,శ్రీనివాస్‌చారి,. బిసన్నఎండి బాలమియా.,ఏసుప్రభు తదితరలు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకాన్ని నివారించాలి

నవతెలంగాణ- పెబ్బేరు

ప్లాస్టిక్ వాడకాన్ని నివారించాలని మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి వ్యాపార దుకాణదారులకు సూచించారు. పెబ్బెర్ మున్సిపాలిటీలో కమర్షియల్ షాపుల వద్ద ప్లాస్టిక్ రైడ్ నిర్వహించి, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బ్యాగులను నివారించాలని షాపు యజమానులకు సూచించారు పెబ్బెర్ మున్సిపాలిటీలో 10కిలోల ప్లాస్టిక్ బ్యాగులను స్వాధీనం చేసుకుని 2100/- జరిమానా విధించారు. మున్సిపల్ కమీషనర్ అశోక్ రెడ్డి మాట్లాడుతు ప్లాస్టిక్ వాడటం నిషేధం ఉంది, ప్లాస్టిక్ ను వాడిన అమ్మినా కొన్నా గాని చట్ట పరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.



కాంగ్రెస్ ఫ్లెక్సీలలో టీఆర్ఎస్ నాయకుల ఫోటోలు



నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయ కులు టిఆర్ఎస్ పార్టీ నాయకుల ఫోటోలు వేయడం కాంగ్రెస్ పార్టీ దృశ్చర్యంగా అభివర్ణించడం జరిగిందన్నారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అన్నారు శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. సీఎం పర్యటన సందర్భంగా టిఆర్ఎస్ నాయకుల షమీంఖాన్, మహమ్మద్ ఫోటోలు వాడడం కాంగ్రెస్ పార్టీ దృశ్చర్యాన్ని మైనార్టీ సెల్ అధ్యక్షులు జోయబ్ హుస్సేన్ తీవ్రంగా ఖండించారు. ఇదే కాకుండా మైనింగ్ శాఖకు చెందిన వారిని కూడా ఫ్లెక్సీలు వేయడం జరిగిందని వారు ఒక సంఘం శాఖకు చెందిన వారిని కూడా ఫోటోలను ఫ్లెక్సీ లలో వేశారని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు ఎవరు కాంగ్రెస్ నాయకులు ఎవరు టిఆర్ఎస్ నాయకులు తెలియకుండా ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని, ఫ్లెక్సీల షాపు వద్ద ఉన్నటువంటి ఫోటోలను తీసుకొని ఇష్ట రీతిలో వాడుకుంటున్నారని వారన్నారు. తమ ఫోటోలను వాడుకోవడాన్ని బట్టి నసీంఖన్, మహమ్మద్ లో తీవ్రంగా ఖండించారు.

సీఎం పర్యటన ఏర్పాట్లను డిఐజి, ఎస్పీ పరిశీలన



నవతెలంగాణ -వనపర్తి రూరల్

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం వనపర్తి జిల్లా పర్యటన సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాల హెలిపాడ్ నుంచి జెడ్పీ హెచ్ ఎస్ బాలుర ఉన్నత పాఠశాల వరకు రూట్ బందోబస్తును పరిశీలించారు. విఐపి కాన్వాయ్ వెళ్లే సమయంలో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా రోడ్డు ఓపెనింగ్ పార్టీ బందోబస్తు ఏర్పాటు చేయాలని వారు సూచించారు, ఈ మీటింగ్ కు వాహనాల ద్వారా వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ డిపోలో పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని, వాహనాల వారు తమకు కేటాయించిన ప్రదేశాల్లో మాత్రమే పార్కింగ్ చేయాలని వారు తెలిపారు. ప్రజలు అత్యవసరమైన పరిస్థితులలో ఇబ్బందులలో ఉన్న వెంటనే వందకు డయల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో వనపర్తి సీఐ కృష్ణ, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

వివాహ వేడుకకు మాజీ జెడ్పీటీసీ హాజరు

మదనాపురం : మదనాపురం మండలంలోని అజ్జకోలు గ్రామానికి చెందిన రుక్మనమ్మ వెంకటయ్య కుమార్తె వివాహ ప్రధానం వేడుక కొత్తకోట పట్టణంలో శనివారం నాడు జరిగింది. మదనాపురం మండలం మాజీ జెడ్పిటిసి మహానంది కృష్ణయ్య యాదవ్ మండల బిఆర్ఎస్ నాయకులతో కలిసి హాజరై నూతన వధువును ఆశీర్వ దించారు.కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు బిట్లి యాదగిరి, మదనా పురం పట్టణ అధ్యక్షులు ఆవుల బాలకృష్ణ, నాయకులు శ్రీనివాసులు, సూరిబాబు,మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలు తక్షణమే కూల్చివేయాలి : సీపీఐ

నవతెలంగాణ- ఆత్మకూరు

సిపిఐఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు మూడవ రోజు నిరవధిక నిరసన కొనసాగింది. ఈ ఆందోళన శిబిరాన్ని కి రవీందర్ అధ్యక్షత వహించారు.ఈసందర్భంగా సిపిఐ జిల్లా నాయకులు అబ్రహం మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణంలో 10శాతం భూమి నీ భూకబ్జాదారుల నుండి ప్రభుత్వం గుర్తించి వెలికి తీయాలని అన్నారు. అదేవిధంగా టీఎన్జీవో బిల్డింగ్ పక్కల గల 20 ఫీట్ల రోడ్డు ఆక్రమణకు గురవుతున్నదని అందుకు కారకులైన బంగారు వ్యాపా రస్తుడు బంగారు శ్రీను పై వెంటనే పీడీ యాక్ట్ కేసు నమోదు చేయాలని అందుకు సహకరించిన మున్సిపల్ కమి షనర్, టిపిఓ,లను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ కట్టడాలను తక్షణమే కూల్చివేయాలని భూ కబ్జాలపై మున్సిపల్ శాఖ శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్, ఏఐటియూసి బీడీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్,సీపీఐ జిల్లా కార్యదర్శి కె. విజయరాములు భూములకు రక్షణగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు ఏ భాస్కర్, మోషే, ఎన్ ఎఫ్ డబ్ల్యూ జిల్లా కార్యదర్శి గీతమ్మ, నిస్సార్, సోలు , శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మహారాజ శ్రీ మొదటి అడిషనల్ జూనియర్ జడ్జి కోర్టు, వనపర్తి.
O.S.No. 66 of 2022
Between:-
శ్రీమతి K.లలిత ..... వాది
మరియు
1. డి. బాలయ్య @ బాలరాజు S/o Late. D. రాములు, Age: 56 years, Occ: Agril, R/o H.No.26-86 గాంధీనగర్, వనపర్తి టౌన్ (D1) 2. డి. శ్రీను S/o Late.డి. రాముల, Age: 52 years, Occ: Agril, R/o H.No.26-86, గాంధీనగర్, వనపర్తి టౌన్ (D2) ....ప్రతివాదులు
ఇందుమూలముగా తెలియజేయటం ఏమనగా పైన తెలిపిన వాది అయిన శ్రీమతి K.లలిత ద్వారా కొనసాగిస్తున్న పై దావా పెండింగ్‌లో ఉంది. ఈ దావాలో ప్రతివాదులు నుండి బాగ పరిష్కారం కొరకు ఈ కోర్టులో దావా వేసినారు. అట్టి దావా సమన్లు మీకు అనేక మార్లు కోర్టుద్వారా పంపిననూ తామీలు కానందున ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయునది. ఏమనగా పై కేసు తేది: 21/3/2025(21/3/2025) నాడు మీ యొక్క హాజరు నిమిత్తం వాయిదా వేయబడి ఉన్నది. కావున మీరు పైన తెలిపిన కోర్టులో తేది:21-03-2025న ఉదయం 10:30 ని.ల నుండి సాయంత్రం 5:00 గం.ల వరకు వ్యక్తిగతంగా గాని లేదా ప్లీడరు ద్వారాగాని హాజరు అయి ఏవైన ఆక్షేపణలు ఉన్న తెలియజేసుకోగలరు. లేని యెడల దావా మీకు పరోక్షంగా నిర్ణయించబడును.
// కోర్టు వారి అనుమతితో //
ఇట్లు
T. Srinivasa Colony, BSc, B.L
N. Ramdooli, B.Srinivasulu,
K. Yadagiri, M.Narender Babu
Advocate
R/o H.No.11-86, Bhahmir Street
Wanaparthy.
Cell: 9885218375

మహరాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జ్ కోర్టు గద్వాల.
I.A.No. 203/2023 in O.S.No.102/2023
Between:
శ్రీమతి రేణుక D/o హన్మన్న Late. W/o. Hanumanth Reddy, వయస్సు: 50 సం॥, వృత్తి: వ్యవసాయం, నివాసం: బాయిదొడ్డి గ్రామం, రాయచూరు జిల్లా. ....వాది
మరియు
1. శ్రీమతి సరోజమ్మ W/o Late. దామోదర్, వయస్సు:51 సం॥లు, వృత్తి: వ్యవసాయం. 2.అవినాష్ S/o Late. దామోదర్, వయస్సు:28సం॥,వృత్తి: Softwer Engineer 3.శ్వేత S/o Late.దామోదర్, వయస్సు: 26సం॥, వృత్తి: Softwer Engineer 4.రితేష్ S/o Late. దామోదర్, వయస్సు: 25 సం॥ వృత్తి: ప్రభుత్వ ఉద్యోగి వీరందరి నివాసం: చింతరేవుల గ్రామం, ధరూర్ మండలం. 5.అనిత D/o Late. వెంకటమ్మ, వయస్సు: 36 సం॥, వృత్తి: వ్యవసాయం. 6.వరలక్ష్మీ D/o Late.వెంకటమ్మ, వయస్సు: 34 సం॥, వృత్తి:వ్యవసాయం, నివాసం: చంద్రఘడ్ గ్రామం, అమరచింత మండలం, 7. అరుణమ్మ D/o శ్రీమతి Late. వెంకటమ్మ, వయస్సు: 32 సం॥, వృత్తి: వ్యవసాయం, నివాసం:మస్తీపురం గ్రామం, అమరచింత మండలం, 8. నవీన్ S/o Late. వెంకటమ్మ, వయస్సు:24 సం॥, వృత్తి:విద్యార్థి 9.శిరీష D/o Late.వెంకటమ్మ, వయస్సు:24 సం॥, వృత్తి: విద్యార్థి పై ఇరువురి నివాసం: చంద్రఘడ్ గ్రామం, అమరచింత మండలం ......ప్రతివాదులు,
పై కేసులో నా యొక్క క్లైంటు అయిన శ్రీమతి రేణుక @ నర్సింగమ్మ గారు స్థిరాస్తి భాగపరిష్కార నిమిత్తం స్థానిక మహరాజశ్రీ జూనియర్ జడ్జి కోర్టు, గద్వాల నందు O.S.No.102/2023 నా పై కనబరచబడిన 1-9 వరకు గల ప్రతివాదులపై కేసు వేసి ఉన్నారు. కానీ అందులో ప్రతివాది 1 నుండి 4 వరకు సమన్లు ముట్టినవి. కానీ ప్రతివాది నెం. 5 నుండి 9 వరకు ముట్టలేదు. కావునా పై కనబరచబడి ప్రతివాది నెం 5 నుండి 9 అనగా శ్రీమతి 5 అనిత 6 వరలక్ష్మీ 7 అరుణమ్మ 8 నవీన్ 9 శిరీష గార్లకు నేటి వరకు సమన్లు తామీలు కాలేదు కావునా ప్రతివాది నెం.5 నుండి 9 వరకు గల ప్రతివాదులకు నేడు పత్రికా ప్రకటన ద్వారా కోర్టు వారి ఉత్తర్వుల మేరకు పత్రికా ప్రకటన ద్వారా తెలియపరచుచున్నాం. పై కేసు యొక్క తదుపరి వాయిదా తేది.7-3-2025 నాడు కలదు. కావునా ప్రతివాదులైన 5 నుండి 9 వరకు గల వారు మీరు ప్రత్యక్షముగా కానీ మీ తరపున మీ న్యాయవాది గారు గానీ కోర్టు వారి ముందు హాజరు కాగలరు లేని యెడల చట్టము నకు అనుగుణంగా కోర్టు తీర్పు వెలువరించబడును.
// కోర్టు వారి ఉత్తర్వు మేరకు //
T.మనోహర్
K. ఆనంద్ కుమార్
న్యాయవాదులు
R/o. H.No. 7-13-3/59, New H.B. Colony,
గద్వాల - 509125.

ప్రతి గ్రామానికి ఇసుక అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి.ఆంజనేయులు



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

భవన నిర్మాణ కార్మిక రంగాన్ని మరింత బలోపేతం చేయాలంటే ప్రతి గ్రామానికి ఇసుక అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు డిమాండ్ చేశారు. పట్టణంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో శనివారం కమిటీ సమావేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు భోజరాజు శ్రీనివాసులు, అధ్యక్షన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. నియోజకవర్గంలో ఇసుక కొరత వల్ల నిర్మాణ పనులు తగ్గి భవన నిర్మాణం కార్మికులకు ఉపాధి దొరకడం లేదని ఆయన అన్నారు. గతంలో ఆర్డీవోతో పాటు ఎమ్మెల్యేకు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రాలు ఇవ్వడం జరిగినదని ప్రస్తుతం ఇసుక కొరత తగ్గిన భవన నిర్మాణ కార్మికులకు ఇసుక ఆన్‌లైన్ ద్వారా ఈరోజు బుక్ చేస్తే వారం పది రోజులకు రావటం వలన పనులు సక్రమంగా జరగడంలేదని అంతేకాకుండా పంజుగుల, తర్నికల్ లాంటి గ్రామాలకు ఆన్‌లైన్ రిజిస్టర్ కావడం లేదని కేవలం కల్వకుర్తి టౌన్‌కు మాత్రమే ఆన్‌లైన్ ద్వారా ఇసుక వస్తున్నదని చుట్టూ గ్రామాలలో కూడా నిర్మాణ పనులు జరిగిన కార్మికులకు అందరికీ పని దొరకాలంటే అన్ని గ్రామాలకు ఇసుక కొరత లేకుండా ఆన్‌లైన్‌లో అందరికీ చేరే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సమావేశం ద్వారా తెలిపారు. ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకం ద్వారా అమలవుతున్న పథకాలను కార్మికులకు సకాలంలో చేరే విధంగా అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సంవత్సరాల తరబడి చనిపోయిన వారికి డీసీఎల్ కార్యాలయంలో పరిహారం చెల్లించకుండా జాప్యం జరుగుతున్నదని ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్ట వలసి వస్తున్నదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం కమిటీ ఉపాధ్యక్షులు దర్శన్ రెడ్డి, కార్యదర్శి ప్రభాకర్, కోశాధికారి యాదయ్య, రాజు గౌడ్, కృష్ణ, వెంకటయ్య, గారెల జంగయ్య, బొట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

'4న బీసీ సభను విజయవంతం చేయాలి'



నవతెలంగాణ- బిజినేపల్లి

మండలంలోని వివిధ గ్రామాలలో ఎన్నికైన బీసీ కమిటీ నాయకులు, కార్యకర్తలు ఈనెల 4న జరిగే బీసీల సభలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. మండలంలోని వివిధ గ్రామాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు గ్రామంలోని బీసీ నాయకులతో చర్చించి రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి 4న జరిగే బీసీ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సభకు రాష్ట్రంలోని బీసీ ముఖ్య నాయకులు హాజరవుతారు. ప్రతి ఒక్కరు రావాలని తెలిపారు.కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు రాజేందర్ గౌడ్, వెంకటస్వామి, ఊరుకొండ రఘుబాబు, సత్యశిల సాగర్, న్యూస్ రిపోర్టర్ తిరుపతి, వివిధ గ్రామాల బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

భీమ్ దీక్ష సభని విజయవంతం చేయండి

- జిల్లా జాయింట్ సెక్రెటరీ మిద్దె ధర్మరాజు



నవతెలంగాణ - తెలకపల్లి

ఈ నెల 15న నిర్వహించే భీమ్ దీక్ష సభని జయప్రదం చేయాలని స్వేరోస్ జిల్లా జాయింట్ సెక్రెటరీ మిద్దె ధర్మరాజు అన్నారు. శనివారం మండల కేంద్రంలో స్వేరోస్ ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 15 నుంచి నెలరోజుల పాటు స్వేరోస్ ఆధ్వర్యంలో భీమ్ దీక్షను చేపట్టనున్నారని తెలిపారు. ఈనెల 15న ఖమ్మం జిల్లా నెలికొండపల్లిలో జరగబోయే భీమ్ దీక్ష ప్రారంభ సభకి జిల్లా నుంచి అధిక సంఖ్యలో తరలివెళ్లి సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు రెడ్డపాకుల శివశంకర్, సంపత్ కుమార్, కొమ్ము రమేష్, శ్రీకాంత్, రేనయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

పంటసాగు ఉత్పత్తి ఉత్పాతకాలను పెంచాలి



నవతెలంగాణ-తాడూర్

తాడూర్ మండలం ఇంద్రకల్ రైతు వేదికలో ఆత్మనిర్భరభారత్-అపరాలు కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ శ్రవణ దృశ్య ద్వారా చేపట్టిన సెమినార్‌లో భాగంగా జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, శ్రీనివాస్ రావు, వాసు, సందీప్ కుమార్ రెడ్డిలు రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ జిల్లా అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ 2025-26 సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం అపరాల పంటల సాగు, ఉత్పత్తి, ఉత్పాదకత పెంచడానికి గాను కేటాయించిన బడ్జెట్ గురించి, కిసాన్ క్రెడిట్ ద్వారా పంట రుణాల పరిమితి పెంపు వ్యవసాయ ఇతర అంశాల గురించి రైతులకు వివరించారు. రైతులు ఏఈఓలు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ బోల్తా.. తప్పిన ప్రాణాపాయం

- ఓవర్ స్పీడ్ కారణం



నవతెలంగాణ-ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలంలోని లక్ష్మపూర్ గ్రామ శివారులో శనివారం ప్రమా దవశాత్తు అదుపుతప్పి ఇసుక ట్రాక్టర్ పంట పొలంలో బోల్తా పడింది. ప్రమాద సమయంలో డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించి కిందకి దుకాడు. ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని స్థానికులు తెలిపారు. ఎదురుగా ఎలాంటి వాహనం రాకపోవడంతో ప్రమాదం తప్పింది. ఐతే ఓవర్ స్పీడ్ కారణమని స్థానికులు తెలుపుతున్నారు. రోడ్లపై వెళ్లాలంటే భయంగా ఉందని అనుమతుల పేరుతో అక్రమ ఇసుక రవాణా కొనసాగుతుందని, దాంతోనే రోడ్లపై వాహనాల రద్దీ పెరిగిందని ప్రజలు తెలుపుతున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరారు.

వెల్దండలో ఎక్సైజ్ దాడులు..

- 400 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం





వెల్దండ : మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామపంచాయతీ ఈదమ బండ తండా, కల్యాణ వాగు తండా, రామోజీ తండాలలో శనివారం ఎక్సైజ్ శాఖ అధికారులు నాటు స్థాన సాగరాలపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా 400 లీటర్ల బెల్లం పానకంతో పాటు 10లీటర్ల నాటుసారా ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. వెల్దండ మండలంలో గుండాల జాతర నేపథ్యంలో ఈ దాడులు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది జ్యోతి, రఘు, నర్స, పర్శరామ్ తదితరులు పాల్గొన్నారు.

శుద్ధ నీటి కేంద్రం ఏర్పాటు



నవతెలంగాణ- వంగూరు

మండలంలోని జాజాల గ్రామ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఫిల్టర్ ట్యాంక్ విద్యార్థుల కోసం మాజీ వీఆర్ఓ గోపాల్ రెడ్డి జ్ఞాపకార్థంతో కుమారులైన మామిడాల కొండల్ రెడ్డి దాత విరాళంగా ఇచ్చారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ సభ్యులు కెవీఎస్.రెడ్డి, కల్వకుర్తి వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పండిత్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొని శుద్ధ నీటి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండాకాలం రావడం నీటి ఎద్దడిని తట్టుకునేందుకు విద్యార్థుల కోసం దాతలు ముందుకు రావడం చాలా సంతోషకరమని వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఇన్చార్జి మురళీ మోహన్ చారి, ఇంద్రమ్మ, కమిటీ సభ్యులు అధ్యక్షులు పర్వత రెడ్డి, లక్ష్మారెడ్డి, ప్రధానోపాధ్యాయులు విజయ భాస్కర్, గ్రామ పంచాయతీ సెక్రటరీ భీమ్ తేజ్ గౌడ్, మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు కృష్ణ, బాలీశ్వర్, రుకియా బేగం, జానీ పాషా, హసీనా బేగం, పరుశరాములు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా ఎకరాకు రూ.6వేలు..

రైతుల అకౌంట్‌లో జమ చేయాలి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు





నవతెలంగాణ-కోడేరు

రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా రైతుల అకౌంట్‌లో ప్రతి ఒక్క రైతుకు వెంటనే జమ చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కేంద్రంలో ఒకటవ వార్డు 14వ వార్డులో రైతు సంఘం సభ్యత్వం చేపింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొదట ఒక ఎకరా తర్వాత రెండు ఎకరాలు మూడు ఎకరాల లోపల రైతులకు వ్యాసంగ సీజన్ సంబంధించి రైతు భరోసా డబ్బులు రైతుల అకౌంట్‌లో జమ చేస్తున్నారని, ఇప్పటికి ఎకరా, రెండు, మూడు ఎకరాల్లో రైతులకు కూడా నాగర్‌కర్నూల్ జిల్లాలో చాలా మందికి డబ్బులు జమ కాలేదని ప్రతిరోజు రైతులు బ్యాంకు దగ్గరికి వెళ్లి తమ అకౌంట్లను పరిశీలన చేసుకుంటున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల అకౌంట్‌లో రైతు భరోసా డబ్బులు ఎకరాకు రూ.6వేలు ప్రకారంగా తక్షణమే వేయాలని డిమాండ్ చేశారు. కోడేరు మండల కేంద్రంలో జనుపల్లి గ్రామంలో జిల్లాలో చాలా గ్రామాలలో సన్న చిన్న కారు రైతు లకు ఉన్న భూమిని సరిపడా డబ్బులు రైతు భరోసా రైతుల అకౌంట్లో జమ కాలేదని సగం డబ్బులు మాత్రమే జమయ్యాయన్ని మిగతా డబ్బులు వస్తావో లేవని రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. కాబట్టి తక్షణమే ఆన్‌లైన్‌లో ఎంత భూమి ఉంటే అంత ప్రకారం రైతు భరోసా అకౌంట్‌లో వెంటనే చేయాలని కోరారు. జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీల భాగంగా ధాన్యానికి బోనస్ డబ్బులు ఇంకా జిల్లాలో వేల మందికి రాలేదని తక్షణమే రైతు భరోసా డబ్బులు విడుదల చేసి రైతుల అకౌంట్‌లో జమ చేసే విధంగా వ్యవసాయ సివిల్ సప్లై అధికారులు కృషి చేయాలని ఆయన సూచించారు. రైతు భరోసా డబ్బులు ఎన్ని ఎకరాల వరకు ప్రభుత్వం ఇస్తుందో నేటికీ కూడా క్లారిటీ ఇవ్వకుండా ఉండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారని, వెంటనే ఎంతవరకు రైతు భరోసా డబ్బులు ఇస్తారని విషయం క్లారిటీ ఇచ్చి రైతులకు ఉన్నటువంటి సందేహాలను నూరుకు చేసి పంట పెట్టుబడి సాయం వెంటనే అందించాలని కోరారు. జిల్లాలో రైతుల ఎదుర్కొంటున్న భరణి సమస్యల వలన రైతులు చాలా ఇబ్బందులు పడ్డారని భవి ష్యత్తులో వచ్చే భూమాతలోనైనా భూ సమస్యల పరిష్కారం దొరుకుతుందని భూమాత ఎప్పుడు వస్తుందోనని రైతుల ఎదురుచూస్తున్నారని ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్నటువంటి ధరణి దరఖాస్తులు వెంటనే పరిష్కారం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా యంత్రాంగం కృషి చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు కార్తీక్, వి.రాజేష్, రైతులు బుడ్డయ్య, చెన్నమ్మ, రాములు, వెంకటేష్, సంజన, తదితరులున్నారు.



బల్మూరు : మండల పరిధిలోని నర్సాయపల్లి గ్రామంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో గ్రామ రైతులతో సభ్యత్వం నమోదు నిర్వహించారు. రైతు సంఘం జిల్లా నాయకులు సరియా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో రైతులను చైతన్య పరిచేందుకు, రైతు సంఘం ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు చేపట్టినట్లు తెలిపారు. రైతులను ఐక్యత పరిచేందుకు, వారి హక్కులను తెలుసుకునేందుకు తాము కృషి చేస్తున్నట్లు తెలిపారు. దేశంలో రైతులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని రైతులు కొనే ఎరువులు విత్తనాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక భారాలు మోపుతున్నాయని, రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరను కల్పించి మార్కెట్‌లో స్వేచ్ఛగా అమ్ముకునే అవకాశాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో దళారులు రైతులను మోసం చేసే వ్యవస్థ స్వతంత్రం వచ్చి 70ఏళ్లు కావస్తున్న పోవడం లేదని ఈ వ్యవస్థను రూపుమాపి రైతులకు న్యాయబద్ధమైన ధరను కల్పించాలని పండించిన పంటను కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్, గ్రామ కార్యదర్శి బాలు, రైతులు రామ్ లాల్, లక్ష్మణ్ బాలు, సీతారాం, చందా, భాష తదితరులున్నారు.

తాడూరు : మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న కేవీపీఎస్ నాయకులు వెంకటస్వామి ఆధ్వర్యంలో ఘనంగా రైతు సంఘ సభ్యత్వాలు నిర్వహించారు. ఈ సభ్యతాలు పొందిన రైతుల్లో ఆనందం వ్యక్తం చేశారు.

కోడేరు ఎస్సైనీ సస్పెండ్ చేయాలి

- మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి
- బీఆర్ఎస్ కుటుంబాలపై దాడి పిరికిపంద చర్య
- దాడి చేసిన వారిపై కేసు నమోదు చేయాలి
- ప్రభుత్వ ఆస్పత్రిలో బీఆర్ఎస్ నాయకులపై దాడులు





నవతెలంగాణ-కొల్లాపూర్

కోడేరు ఎస్సైనీ సస్పెండ్ చేయాలని, కాంగ్రెస్ అధికార పార్టీ అండతోనే బీఆర్ఎస్ రాజు కుటుంబాలపై దాడులు చేయడం పిరికిపంద చర్య అని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు. శనివారం కోడేరు మండలం నారియా నాయక్ తాండ గ్రామం నుంచి కొల్లాపూర్ పట్టణానికి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స చేయించుకునేందుకు వచ్చిన రాజు కుటుంబీకులపై అదే గ్రామానికి చెందిన కొందరు వారిపై దాడులు చేశారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బాధితులను పర్యమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజు కుటుంబీకులకు శ్రీవిద్య, చిట్టి, రవి, సునీత, లాలమ్మ, బాలులకు తీవ్రంగా గాయాలు అయ్యాయన్నారు. మెరుగైన చికిత్సకు హైదరాబాదు తీసుకెళ్లాలని పార్టీ ద్వారా వారికి చికిత్స నిర్వహిస్తామన్నారు. ముఖ్యమంత్రి, జిల్లా మంత్రి ప్రాతినిధ్యం ఊహిస్తున్న కొల్లాపూర్ పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో అంబేద్కర్ నడిబొడ్డున గొడ్డళ్లు, కత్తులతో మా పార్టీ నాయకులపై దాడులకు పాల్పడ్డారు. ఎన్నికల ముందు నుంచి వీరిపై ఇది మూడోసారి దాడి అని తెలిపారు. గతంలో రూ.10 లక్షల నష్టం చేశారని అయినా ఓర్పుతో కుటుంబీకులు ఉన్నారు. 30వ తేదీన వారు దాడులకు పాడుపడితే కోడేరు ఎస్సైకి ఫిర్యాదు చేస్తే అధికార పార్టీకి అండగా ఉండి ఫిర్యాదుదారుపైనే దూషించడం జరిగిందని బాధితులు తెలిపారని, ఇలాంటి వారిపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని వారిని సస్పెండ్ చేయాలన్నారు. కౌంటర్ కేసులు పెట్టడం కాదని బాధితులకు అండగా నిలుస్తూ కేసులు నమోదు చేయాలన్నారు కొల్లాపూర్ క్రైమ్ 70 శాతంగా పెరిగిందని, ఇలాంటి దాడులు గత 10 ఏండ్లలో ఎప్పుడూ జరగలేదని పేర్కొన్నారు. పెద్ద కొత్తపల్లి మండలంలో కూడా పార్టీ ఫ్లెక్సీలు కడుతుండగా దాడులు నిర్వహించారని, ప్రతిపక్ష పార్టీలను లేకుండా చేయాలన్న దురుద్దేశంతో మంత్రి అండదండలతోనే దాడులు కొనసాగుతున్నాయని ఆరోపించారు. ప్రజలు శాంతిభద్రతలను కోరుకుంటున్నారని వారిని భయభ్రాంతులకు గురి చేస్తూ వస్తున్నారన్నారు. ప్రతిపక్ష పార్టీలను లేకుండా చేయాలన్న దురుద్దేశంతో ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారన్నారు. దాడులు జరిగిన తర్వాత పోలీసులు ఇక్కడికి వచ్చి విచారణ కూడా చేపట్టకపోవడం హేయమైనా చర్య అన్నారు. ఈ ప్రాంత సీసీ ఫుటేజ్‌లను పరిశీలించాలని, దోషులు ఎవరైనా, ఎంతటి వారైనా వారిపై అటెంప్ట్ మర్డర్ కేసులు నమోదు చేయాలన్నారు. ముఖ్యమంత్రికి ఈ ప్రాంత మంత్రికి చిత్తశుద్ధి ఉంటే కేసులు నమోదు చేయించి చిత్తశుద్ధి చాటుకోవాలన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు కార్యకర్తలకు అండగా ఉంటారన్నారు. కేసులు నమోదు చేయకుంటే పార్టీ ఆధ్వర్యంలో బాధితుల అండగా నిలిచి ధర్నాలు చేపడతామని హెచ్చరించారు.కార్యకర్తలు ఎవరు అధైర్య పడుద్దని ప్రజలు అన్ని గమనిస్తున్నారని రాబోయే రోజులు బీఆర్ఎస్‌వేనని తెలిపారు.

అధికారం పోగానే అచ్చంపేటలో.. కనుమరుగైన మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే

- వారి పార్టీ నాయకుల శుభకార్యాలకు పరిమితమైన మాజీ నేతలు





నవతెలంగాణ-అచ్చంపేట

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) తెలంగాణ సెంటిమెంట్‌తో 2014లో అధికారంలోకి వచ్చింది. 10 ఏళ్లు అధికారంలో ఉన్నారు. ఏడాది క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో అధికారం కోల్పోయారు. నాగర్‌కర్నూలు జిల్లాలో భారత రాష్ట్ర సమితి పార్టీకి చెందిన నలుగురు నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, కల్వకుర్తి, అచ్చంపేట ఎమ్మెల్యేలు ఓడిపోయారు. అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు గోరంగా 50వేల ఓట్లతో డాక్టర్ వంశీకృష్ణ చేతిలో ఓడిపోయారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులుగా మల్లు రవి చేతిలో బీఆర్ఎస్ పి.రాములు ఓడిపోయారు .పదేళ్లు అధికారం ఇచ్చిన ప్రజలను మాజీ ఎంపీ పి.రాములు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజులు మర్చిపోయారు. వారి సంక్షేమం, పథకాలు లబ్ది పైన పూర్తిగా మర్చిపోయారాని పట్టణంలో చర్చ జరుగుతుంది. అధికార అహంకారంతోనే వారికి నల్లమల్ల అచ్చంపేట నియోజకవర్గం ప్రజలు తగిన బుద్ధి చెప్పారని జోరుగా చర్చ జరుగుతుంది. అప్పుడప్పుడు వారి పార్టీ ముఖ్య నాయకుల కుటుంబ సభ్యులలో జరుగుతున్న శుభకార్యాలకు హాజరవుతూ కాలక్షేమం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రజా పాలన వ్యవస్థ పైన వంతుకు దంచేసే విధంగా విమర్శలు చేస్తున్నారని పలు రాజకీయ పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు. దళిత బంధు పేరుతో 10 లక్షలు కొందరు మాత్రమే గువ్వల బాలరాజుకు సానుకూలంగా ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాల పేరు చెబుతూ అధికారులకు వచ్చింది. చెప్పిన పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం విధి విధానాల పైన అచ్చంపేటలో గువ్వల బాలరాజు ఎలాంటి నిరసన కార్యక్రమాలు చేయడం లేదు. అధికారం పోగానే ఎన్నికల్లో ఓడిపోగానే ప్రజలకు దూరం అవడం సరైన పద్ధతి కాదని రాజకీయ పార్టీ కార్యకర్తలు, నాయకులు చర్చించుకుంటున్నారు.ప్రజా సంక్షేమంపై ఇప్పటికైనా మాజీ ఎంపీ, ఎమ్మెల్యే తమ బాధ్యతను నిర్వహించవలసిన అవసరం ఎంతైనా ఉంది.

మాదిగ అమర వీరులకు ఘన నివాళి





నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

ఎమ్మార్పీఎస్ ఆవిర్భావం నుంచి ఎస్సీ వర్గీకరణ సాధన కోసం పోరాడి 9మంది మాదిగ బిడ్డలు ఆత్మార్పణం చేశారు. మాదిగ బిడ్డల త్యాగాలకు మార్చి 1న మాదిగ అమరవీరుల దినోత్సవం కొల్లాపూర్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జిల్లా నాయకులు మంద నరసింహ మాదిగ, ఎంఈఎఫ్ డివిజన్ అధ్యక్షులు కారంగి నరసింహ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పుట్టపాగ రాము మాదిగ, సీనియర్ నాయకులు పుట్టపాగ సంగమయ్య, మల్లెల సుధాకర్, మహేష్, పసుపుల రాము, పసుపుల కురుమయ్య, శీలం వెంకటేష్, నాయకులు బాలకృష్ణ, నాగస్వామి, బోరెల్లిరాముడు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ఉన్న అంబేద్కర్ విగ్రహం ముందు మండల దళిత నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు దానం జగన్ రాజ్, జోగు ప్రదీప్, జోగు దేవస్వామి, పి.స్వామి, మీదింటి సురేందర్, దానం బాలరాజ్, కాళ్ల రాజు, జోగు శేఖర్, కండయ్య, నాగేష్, వట్టేపు వెంకటయ్య, బెక్కరి శివ, జి.వెంకటేష్, వెంకట్ స్వామి జోగు సాయి కృష్ణ పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : ఎమ్మార్పీఎస్ అమరవీరులకు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో జోహార్లు తెలుపుతూ ఎమ్మార్పీఎస్ నాయకులు వారికి నివాళులు అర్పించారు. ఎస్సీ వర్గీకరణలో భాగంగా అమరవీరులు తమ ప్రాణాల సైతం లెక్కచేయకుండా పోరాడారని వారు వారిని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వడ్డేమాన్ రాములు, నాయకులు పాల్గొన్నారు.

కోడేరు : మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా శనివారం కోడేరు మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర అమరవీరులకు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మిద్దె కృష్ణయ్య ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. కార్యక్రమంలో దళిత మండల నాయకులు మేస్త్రీ కుర్మయ్య సీనియర్ దళిత జర్నలిస్ట్ లాలయ్య, ఆధి సోమనాథ్, జోగు నాగ శేషయ్య, మిద్దె నాగేష్, ఆధి కొమ్ము దానయ్య, మిద్దె రామ కృష్ణ, ఆధి శరత్, ఆధి రాజు, బొట్టు వెంకటస్వామి, యాపచెట్టు లాలు, ఖానాపూర్ దర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

తాడూర్ : ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రం బస్టాండ్ కూడలిలో మాదిగల అమరవీరులకు శనివారం నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ గడ్డం ఆంజనేయులు, ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు పాపగల పరశురాములు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గడ్డం జగన్, బంగరోల్ల భీమయ్య, గడ్డం ఆంజనేయులు, గడ్డం జంపయ్య, భవాని పరశురాములు, భవాని జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఊరుకొండ : మండల కేంద్రంలోని కల్వకుర్తి జడ్చర్ల ప్రధాన రహదారి పక్కన బస్టాండ్ ఆవరణలో గల డాక్టర్ బి.ఆర్.అంబేత్కర్ విగ్రహం వద్ద మాదిగ అమరవీరులకు ఘనంగా నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రాజు మాదిగ, ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షులు బరిగేల రాము మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు మైసయ్య మాదిగ, బచ్చలకూర రమేష్ మాదిగ, మాదిగ కళాకారుల మండల అధ్యక్షులు ఎర్రశయని పరమేష్ మాదిగ, ప్రజానాట్య కలమండలి జిల్లా కార్యదర్శి



బొల్లె జగన్ మాదిగ, రవి మాదిగ, బహుజన నాయకులు అంకూరి పరుశురాం మాదిగ, పోలె భాస్కర్ మాదిగ, చందు మాదిగ, రాచూరు విజయ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : మాదిగ జాతి అభివృద్ధి కోసం ఎన్నో పోరాటాలు చేసి అమరులైన అమరవీరులకు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో శనివారం మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారి చిత్రపటాలకు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, మండలం ఇన్చార్జ్ శీలం అగ్రస్వామి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు చెల్లెపాటి రాజమౌళి, సీనియర్ నాయకులు కదిరేపాటి నరసింహ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొల్లె రామకృష్ణ, డప్పు కళాకారుల మండల అధ్యక్షులు ఏ.పరశురాం, మండల యువజన కాంగ్రెస్ విభాగం అధ్యక్షులు పడాల నాగబాబు, పెద్దకొత్తపల్లి మండలం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి విభాగం మీడియా ఇంచార్జ్ కద్దల అర్జున్, పుట్టపాగ మధు ఎమ్మార్పీఎస్ సాతాపూర్ గ్రామ అధ్యక్షుడు, కుంటిపిల్ల రమేష్(వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు), పాటల నరసింహ, సీనియర్ కళాకారుడు విష్ణు, జానపద కళాకారుల సంఘం మండల ఉపాధ్యక్షులు, యాదగిరి డప్పు కళాకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, నాయకులు చిన్నయ్య పాల్గొన్నారు.









విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని నారాయణపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీశైలం తెలిపారు. ఈ స్వయం పరిపాలన దినోత్సవంలో జిల్లా విద్యాశాఖ అధికారిగా ప్రియాంక, మండల విద్యాశాఖ అధికారిగా భవాని, ప్రధానోపాధ్యాయురాలుగా సోనిలు విధులను చక్కగా నిర్వర్తించినట్టు తెలిపారు. సాతాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీశైలం ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థినీ, విద్యార్థులకు పలు సూచనలు ఇచారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు లలిత, రాజు, పరమేశ్వర్, సీఆర్పీ రాము, విద్యా కమిటీసభ్యులు, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనారు.

చంద్రబండ తండా ప్రభుత్వ పాఠశాలలో..



మండల పరిధిలోని చంద్రబండ తండా ప్రభుత్వ పాఠశాలలో శనివారం విద్యార్థుల చేత స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.మల్లయ్య తెలిపారు. డీఈవోగా వరుణ్, ఎంఈఓగా కె.సరిత, ప్రధానోపాధ్యాయునిగా కె.ఐషు, ఉపాధ్యాయులుగా సునీల్, జశ్వంత్, రాజేందర్, సుమన్‌లు తమదైన శైలిలో తోటి విద్యార్థులకు విద్యను బోధిస్తూ విధులను చక్కగా నిర్వహించారని తెలిపారు. ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. కార్యక్రమం లో స్వీపర్, అంగన్వాడీ టీచర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రైతులకు విద్యుత్తు సమస్య రాకుండా చూడాలి

- ఏడీఈ నీలి గోవిందు



నవతెలంగాణ-గట్టు

మండల కేంద్రంలోని ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్‌లో శనివారం ఏడీఈ నీలి గోవిందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు విద్యుత్ సమస్య రాకుండా చూడాలన్నారు. కనుక ప్రతి రైతులకు విద్యుత్ సమస్య లేకుండా చూడాలని ఆయన తెలిపారు. అదేవిధంగా గట్టు మండలానికి కోటి యాభై లక్షలు మంజూరయ్యాయి. వాటిని విద్యుత్ సబ్ స్టేషన్ లో-వోల్టా సమస్య గాని పాత పోల్ ఉంటే తీసివేయడానికి గాని పాత విద్యుత్ వైర్లు పోయి ఉంటే తొలగించి కొత్తగా ఏర్పాటు చేయడానికి గానితో పాటు విద్యుత్ ట్రాన్స్‌ఫారం కింద ఉన్న దిమ్మెలను పడిపోయిన వాటిని కట్టించడానికి వాటి కొరకు గాని తదితర మరమ్మతల కొరకు రాలేదు. కోటి 50 లక్షలు మార్చి 31 వరకు ఇతర మరమ్మతులు పూర్తి చేయాలని తెలిపారు. అంతే కాకుండా గ్రామాలలోని చాలా గృహాలకు కొత్త కలెక్షన్ లేని వాటికి కొత్త కలెక్షన్లు తీసుకోవాలని తెలిపారు. అక్రమంగా విద్యుత్తు కలెక్షన్ తో తీసుకున్న వారిపై కేసు నమోదు అయితాయని తెలిపారు. కనుక ప్రతి ఒక్కరు కూడా ప్రతి ఇంటికి విద్యుత్ మీటర్లను తీసుకోవాలని ఆయన తెలిపారు. అంతేకాకుండా గట్టు మండలానికి తుమ్మలచెరువు గ్రామంలో నూతన సబ్‌స్టేషన్ మంజూరైనది.దాని అంచనా రెండు కోట్ల 50 లక్షలు కూడా మంజూరైనట్లు తెలిపారు. టెండర్ పూర్తి కాగానే పనులు ప్రారంభిస్తారని తెలిపారు. అదేవిధంగా ఆలూరు విద్యుత్ సబ్ స్టేషన్‌లో లో-వోల్టేజ్ సమస్య ఎక్కువగా ఉండడం వలన గంగనపల్లి నుంచి 8.5 కిలోమీటర్ల దూరంలో 75 లక్షలు పెట్టి విద్యుత్ లైను ఏర్పాటు చేయడమైనది. దాంతో ఆలూరు విద్యుత్‌లో సబ్‌స్టేషన్ లో-ఓల్టేజ్ సమస్య తీరిందని ఆయన తెలియజేశారు. దాంతోపాటు గట్టులో ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్ కూడా అక్కడి నుంచి తీసుకొని అవకాశం కలిగిందని తెలిపారు. గట్టులో ఎప్పటికీ సమస్య ఉండదని తెలిపారు. ఎప్పటికీ రైతులు విద్యుత్ సమస్య ఉండకూడదని తెలిపారు. ఆయనతోపాటు విద్యుత్ ఏఈ చిన్నయ్య ఉన్నారు.

యుద్ధభేరిని విజయవంతం చేయండి



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లా కేంద్రం బాయ్స్ హై స్కూల్‌లో 2024 డీఎస్సీ రిక్రూట్‌మెంట్ టీచర్ల ట్రైనింగ్ సెంటర్‌లో నూతనంగా ఉద్యోగం పొందిన ఉపాధ్యాయులకు సీపీఎస్ విధానం రద్దు అవశ్యకతా గురించి వివరించారు. అనంతరం పాత పెన్షన్ సాధనకై హైదరాబాద్ ఇందిరా పార్క్ దగ్గర మార్చి 2న జరిగే యుద్ధభేరి పోస్టర్ ఆవిష్కరించారు. గద్వాల జిల్లా నుంచి అధిక సంఖ్యలో తరలి ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నాగరాజు, జిల్లా క్రమ శిక్షణ కమిటీ చైర్మన్ నరసింహ, కోర్స్ డైరెక్టర్ ఏస్తార్ రాణి, పాఠశాల గేజిటెడ్ హెడ్మస్టర్ ఎమ్మాన్యులు, గద్వాల్ మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, గద్వాల్ టౌన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మహమూద్ బాషా,ఆర్పిలు షేక్షావలి, జయమ్మ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులందరికీ.. అపార్ నంబర్‌ను వచ్చేటట్లు చేయాలని



నవతెలంగాణ-ధరూర్

ధరూర్ మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో మార్లబీడు ప్రాథమిక పాఠశాలను ప్రార్థన సమయంలో సందర్శించి విద్యార్థులందరికీ అపార్ నంబర్‌ను వచ్చేటట్లు చేయాలని ఉపాధ్యాయులకు సూచించడం అయినది. అదేవిధంగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి ప్రతి ఒక్క విద్యార్థికి చదవడం రాయడం మరియు గణితంలో చతుర్విధ ప్రక్రియలు వచ్చేటట్లు చేయాలని ఉపాధ్యాయులకు సూచించడం అయినది. మధ్యాహ్న భోజనాన్ని శుభ్రంగా చేయాలని వంట వారికి సూచించడం జరిగింది.


జాతీయ టైలర్స్ డే సంబరాలు



నవతెలంగాణ-ధరూర్

ఒకేషనల్ విద్యలో భాగంగా ధరూర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉప్పేరు పాఠశాలలో టైలరింగ్ విభాగం నుండి పిల్లలను వృత్తి విద్యలో నైపుణ్యం పెంపొందించుకోవడానికి ప్రొఫెషనల్ విద్య ఉపయుక్తం అవుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌరీశంకర్ తెలిపారు. పాఠశాలలో టైలరింగ్ ఉపాధ్యాయురాలు మల్లేశ్వరి, క్రాఫ్ట్ ఉపాధ్యాయురాలు దివ్యభారతి గార్లు పాఠశాలలోని 6 నుండి 10 తరగతుల విద్యార్థులకు టైలరింగ్, కుట్లు అల్లికలలో తర్ఫీదు ను ఇస్తారు వీటివల్ల విద్యార్థులు భవిష్యత్తులో ప్రతి విద్యలను ఎంపిక చేసుకునే అవకాశం ఎంతైనా ఉందని ప్రభుత్వం వారు కల్పించిన ఈ సదవకాశాన్ని వినియోగించుకొని టైలరింగ్ కుట్లు అల్లికలు విద్యలో నైపుణ్యం సాధించాలని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి రవీంద్రబాబు విచ్చేసి విద్యార్థుల ప్రదర్శనలు తిలకించారు.

బెటర్ లైఫ్ పాఠశాలలో.. ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



నవతెలంగాణ - జోగులంబ గద్వాల

జిల్లా కేంద్రంలోని బెటర్ లైఫ్ మోడల్ స్కూల్లో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్, డీసీఈబీ సెక్రటరీ ప్రతాప్ రెడ్డి హజరయ్యారు. విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను చూసి వారి ప్రతిభకు ప్రత్యేక బహుమతులతో అభినందించారు. విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను వీక్షిం చి విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ యస్.సంజీవరెడ్డి, ప్రిన్సిపాల్ టి.సౌజన్య ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరమార్శ



నవతెలంగాణ-గట్టు


మండలం పరిధిలోని రాయపురం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు కురువ భీమయ్య ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. అదేవిధంగా గట్టు మండల పరిధిలోని మాచర్ల గ్రామంలోని నాయకులు నర్సింహులు మాతృమూర్తి అయ్యప్ప జములమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు.అదే విధంగా మాచర్ల గ్రామంలోని కార్యకర్త రాజేష్ తండ్రి గుర్రంబాయి రాజన్న అనారోగ్యంతో బాధపడుతున్న మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండ్ల బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఎమ్మెల్యే వెంటే మాజీ ఎంపీపీ విజయ్, నాయకులు రామకృష్ణ రెడ్డి, మోహన్ గౌడ్ రాజాప్ప గౌడ్, రంగస్వామి, ప్రవీణ్, ఆలీ సురేష్, శ్రీనివాస్ రెడ్డి, రాజు గౌడ్, సంతోష్, మహమ్మద్, సిద్దు, ఆనంద్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు యూడీఐడీ నంబర్‌ను కేటాయించాలి

- సెర్ఫ్ సీఈవో దివ్య దేవరాజన్

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

దివ్యాంగులకు యూడీఐడీ నంబర్‌ను కేటాయించాలని సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ అన్నారు. శనివారం, హైదరాబాదు నుంచి సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ మాట్లాడుతూ దివ్యాంగులకు యూనిక్ ఐడి జారీ, సౌర విద్యుత్ ప్లాంట్లపై అన్ని జిల్లాల కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ బదులు యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ చేయాల్సి ఉంటుందని, సదరం సర్టిఫికెట్ నుంచి ఈ కార్డు జారీకి బదిలీ చేసేందుకు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలన్నారు. దివ్యాంగులకు వైద్యులచే ధృవీకరించిన వైకల్య శాతంతో కూడిన సదరం సర్టిఫికెట్‌ను యూడిఐడి పోర్టల్‌లో నమోదు చేయాలని, దివ్యాంగులకు సంబంధించి ఇతర వివరాలు సంపూర్ణంగా నమోదు చేయాలన్నారు. దివ్యాంగులకు యూడీఐడీ కార్డు స్పీడ్ పోస్ట్ ద్వారా నేరుగా ఇంటి చిరునామాకు అందుతుందని సీఈఓ తెలిపారు. అంధులకు విజన్, కుష్టు వ్యాధి గ్రస్తులు, వినికిడి సమస్య గలవారు, అంగవైకల్యం గలవారు, మానసిక వైకల్యం గల వారికి వైకల్య శాతాన్ని పరిశీలించి యూడీఐడీ కార్డులు జారీ చేయాలన్నారు. నూతనంగా యూడీఐడీ కార్డుల కోసం మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చుని, సదరం సర్టిఫికెట్ ఉన్నవారికి జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ద్వారా యూడీఐడీ కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 28, 2025 వరకు జారీ చేసిన సదరం సర్టిఫికెట్లతో పెన్షన్, ఇతర సదుపాయాలను తెలంగాణ రాష్ట్రంలో దివ్యాంగులు పొందవచ్చని, ఇతర రాష్ట్రాల్లో ఏదైనా సౌక ర్యం పొందాలంటే దివ్యాంగులకు యూడిఐడి కార్డు తప్పని సరన్నారు. మార్చి ఒకటి నుంచి దివ్యాంగులకు యూడిఐడి జారీ చేయడం జరుగుతుందని, వీటి ద్వారానే పెన్షన్, ఇతర సౌకర్యాలు పొందాల్సి ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న మీ సేవా కేంద్రాల నిర్వాహకులకు, పంచాయతీ కార్యదర్శులకు, విఓఏలకు, సీసీలకు, ఎంపీడీవోలకు, ఏడిఎంలకు యూడీఐడీ దరఖాస్తుల నమోదుపై శిక్షణ అందించాల న్నారు. ఆస్పత్రిలో యూడీఐడీ నిర్ధారణ కోసం అవసరమైన వైద్యులు, పరికరాలు ఉండేలా చూడాలని, క్యాంపు నిర్వహ ణలో దివ్యాంగులకు కుర్చీలు, తాగునీరు, తదితర మౌలిక వసతులను కల్పించాలన్నారు.



జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్‌తో సమన్వయం చేస్తూ ప్రస్తుతం అందుబాటులో ఉన్న వసతులను పరిశీలించి, నూతనంగా కావాల్సిన సదు పాయాలపై ప్రతిపాదనలు అందజేయాలని సీఈఓ కలెక్టర్ల కు సూచించారు. నూతనంగా యూడీఐడీ కార్డు కోసం దర ఖాస్తు చేసుకున్న వారికి ఆస్పత్రిలో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూడీఐడీ కార్డు కేటాయించాలన్నారు.

ప్రధాన మంత్రి కుసుం పథకం కింద సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు కు జిల్లాల్లో స్థలాలను గుర్తించడం జరిగిందని, అక్కడ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసే విధంగా డీపీఆర్‌లను తయారు చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్, అదనపు కలెక్టర్ నర్సింగరావు, డీడబ్ల్యూఓ సునంద, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఇందిర తదితరులు పాల్గొన్నారు.

31లోపు దరఖాస్తులు చేసుకుంటే 25 శాతం రిబేటు

- కలెక్టర్ బి.యం.సంతోష్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్లాట్ల క్రమబద్ధీకరణకు సంబంధించి మార్చి 31వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకునే వారికి ప్రభుత్వం 25శాతం రిబేటు సౌకర్యాన్ని వర్తింపజేస్తోందని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ వెల్లడించారు. నాన్ లే అవుట్ ప్లాట్లు కలిగి ఉన్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత అధికారులకు కలెక్టర్ సమాసం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం నాన్ లేఅవుట్ ప్లాట్ల క్రమబద్ధీకరణకు రిబేటు సదుపాయం కల్పించినందున, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. 2020 ఆగస్టు 26వ తేదీ లోపు దాఖలైన ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులకు మాత్రమే ఇదివరకు క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించగా, ప్రస్తుతం ఆ గడువును ప్రభుత్వం ఎత్తివేస్తూ కొత్తగా దరఖాస్తులు చేసుకునేందుకు వెసులుబాటు కల్పించిందని తెలిపారు. ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తులు చేసుకునే వారికి తగిన సమాచారం తెలియజేస్తూ, వారి సందేహాలను నివృత్తి చేయాలని అధికారులకు సూచించారు. వీలుగా జిల్లాలోని మున్సిపాలిటీలలో సహాయక కేంద్రాలను ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సమగ్రంగా పరిశీలిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సర్వే నెంబర్లు, ప్లాట్ అప్లికేషన్ల సంఖ్య, రోడ్డు విస్తీర్ణం, ఇనాం భూమి, ఇరిగేషన్ ల్యాండ్ వంటి అంశాలను పక్కాగా పరిశీలన జరపాలన్నారు. రఖాస్తుదారులను అనవసర ఇబ్బందులకు గురిచేయకూడదని, క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్ళడానికి ముందే దరఖాస్తుదారులకు సమాచారం అందిస్తే, వారు ప్లాట్ స్థలంలో అందుబాటులో ఉంటారని కలెక్టర్ సూచించారు. క్షేత్రస్థాయి పరిశీలన సందర్భంగా అది ప్రైవేట్ స్థలమేనా లేక ప్రభుత్వ స్థలమా అన్నది అందుబాటులో ఉన్న రికార్డుల ఆధారంగా నిర్ధారించుకోవాలని అన్నారు. ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా ఎల్ఆర్ఎస్ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల పరిధిలో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పరిష్కారంలో ప్రగతి కనిపించేలా అంకితభావంతో పని చేయాలని, వారం రోజుల అనంతరం మళ్లీ సమీక్ష నిర్వహిస్తానని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు, ఇన్చార్జి డీపీఓ నాగేంద్రం, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలి

- ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబ్బాస్

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

మైనారిటీల హక్కులను కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబ్బాస్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని స్థానిక వాల్మీకి కమిటీ హాల్లో అతికుర్ రెహమాన్ సభాధ్యక్షతన,అఖిల పక్షం ఆధ్వర్యంలో నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ- వక్ఫ్ బిల్లుపై పౌరచర్చ అనే అంశంపై నిర్వహించిన సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనారిటీల హక్కులను కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పార్లమెంటు నియమించిన జేపీసిలో ప్రతిపక్ష సభ్యులు సూచించిన ఒక్క సవరణను కూడా ఆమోదించకుండా నియంతృత్వంగా ఆమోదించడం సరైనది కాదన్నారు. మంద బలంతో తీసుకున్న నిర్ణయాలను ఎటువంటి ప్రజాస్వామిక చర్చలు లేకుండా అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ ధోరణిని ప్రజాస్వామిక వాదులు మేధావులు ఖండించాలని కోరారు. భిన్నత్వంలో ఏకత్వం గల దేశాన్ని ఏకపక్ష విధానాలతో రాతి యుగాలలోకి నేడుతున్న కేంద్ర ప్రభుత్వ ధమన నీతిని ఖండించాలని కోరారు. విభజన విద్వేష రాజకీయాలు పెంచి పోషించే ఉద్దేశంతో తీసుకువచ్చిన వక్ఫ్ బిల్లును వెనక్కి తీసుకునేంతవరకు జరిగే పోరాటాలలో సమాజంలో అన్ని వర్గాలు కలిసి రావాలని కోరారు. రాజ్యాంగ పరిరక్షణకు తిలోదకాలు ఇచ్చి ప్రజాతంత్ర హక్కులు కాలరాస్తూ చట్టబద్ధ రాజ్యాంగబద్ధ సంస్థలను నిర్వీర్యం చేస్తూ అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమాన్ని విస్మరిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని కోరారు. వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం



కూడా అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని కోరారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం, వక్ఫ్ బిల్లును వెనక్కి తీసుకునేంతవరకు జరిగే పోరాటాలలో కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆవాజ్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండి జబ్బార్, ఇన్సాఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఫయాజ్, అఖిల పక్ష నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, మధుసూదన్ బాబు, న్యాయవాది షఫీ ఉల్లా, సీపీఐ(ఎం), సీపీఐ జిల్లా కార్యదర్శులు ఏ.వెంకటస్వామి, బి.ఆంజనేయులు, తెలంగాణ ప్రజాఫ్రంట్ ప్రభాకర్, ఇసాక్, ముస్లిం రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు రహమతుల్లా, నసురుల్లా, మహబూబ్ ఆలీ, కూర్వ పల్లయ్య, గోపాల్ రెడ్డి, సాదుతుల్ల, భాష, టవర్ మక్బూల్ తాహేర్ జమాలుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

11శాతం రిజర్వేషన్లు సాధించుకున్నప్పుడే అమరులకు ఇచ్చే ఘనమైన నివాళి

- ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్

నవతెలంగాణ - జోగులంబ గద్వాల

11శాతం రిజర్వేషన్లు సాధించుకున్నప్పుడే అమరులకు ఇచ్చే ఘనమైన నివాళి అని ఎమ్మార్పీఎస్ జిల్ల కన్వీనర్ పోగుల రాజేష్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ఆదేశానుసారం ఎమ్మార్పీఎస్ కో-కన్వీనర్ పరుశురాం మాదిగ అధ్యక్షతన భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఏబీసీడీ వర్గీకరణ ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరులకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు సంధ్యపోగు అశోక్ మాదిగ మాట్లాడుతూ ఏబీసీడీ వర్గీకరణ ఉద్యమంలో భాగంగా రిజర్వేషన్‌లను సాధించుటకై, జాతి ఆత్మగౌరవం కోసం ఎనలేని పోరు ఉద్యమంలో పాల్గొని అమరులైన అమరవీరుల త్యాగాలు వర్ణించలేనివన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమంలో అమరులైన అమరవీరులను గుర్తించినట్లే, ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో అమరులైన అమరవీరుల త్యాగాలను గుర్తిస్తూ అమరుల కుటుంబాలకు అండగా నిలవాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎస్సీ మాదిగ ఉపకులాల ప్రజలకు 11శాతం రిజర్వేషన్లు కల్పించి మాదిగ ఉప కులాల ప్రజల పట్ల ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కన్నా మాదిగ, అడ్డకుల మోషన్న మాదిగ, ఐజ అంజనేయులు, రామన్న, కళామండలి జిల్లా అధ్యక్షులు చరణ్ మాదిగ, బీఆర్.ఇమ్మనేయులు, మధు నాయుడు, కోళ్ల మహేష్, ఎంఎస్ఎఫ్ జిల్లా బాధ్యులు తిమ్మన్నా, అమరావయి, రంజిత్ మాదిగ, ప్రభాకర్, హనుమంత్, సురేష్, రాజేష్, శ్రీను, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ధరూర్ : మండల పరిధిలో నీలహళ్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ చరణ్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ సూచన మేరకు ఎస్సీ రిజర్వేషన్ల కోసం ఏబీసీడీ వర్గీకరణ సాధించుటకై, వర్గీకరణ ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమరుల త్యాగాలను స్మరిస్తూ, వారికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాము మాదిగ, కొమ్ము జగన్ మాదిగ, మండల ఎమ్మార్పీఎస్ నాయకులు



నీలహళ్లి గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు జగన్నాథం, గోవిందు, నర్సింహులు, బజరప్పా, వడ్ల మనేప్ప, అరుణ్, సూరి, నర్సింహులు, అశోక్, ఇర్కిచేడు శంకర్, రంగస్వామి, కేటి దొడ్డి నర్సింహులు నాయకులు పాల్గొన్నారు. అలాగే కేటి.దొడ్డి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎమ్మార్పీఎస్ కేటి.దొడ్డి మండల ఇంచార్జి గువ్వలదిన్నె జంబయ్య మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ పోరులో అసువులు బాసిన మాదిగ అమరవీరుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో నక్కలి నర్సింలు కొండాపురంరాజు, నందిన్నె అధ్యక్షులు నర్సింహా, పుగ్గాల ఈరన్న, గోకరప్ప, కొండన్న, కర్రెప్ప పాల్గొన్నారు.

గట్టు : మండల కేంద్రమైన బస్టాండ్ ఆవరణంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం శనివారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బలిగెర ఏసన్న ఆధ్వర్యంలో వర్గీకరణ ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరులకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గట్టు మండల అధ్యక్షుడు బలిగెర ఏసన్న మాదిగ, గట్టు మాజీ ఎంపీటీసీ వాల్మీకి, రాష్ట్ర నాయకులు యస్.కృష్ణ నాయుడు, మైనార్టీ జిల్లా నాయకులు మాబాష, ఎమ్మార్పీఎస్ జిల్లా కో-కన్వీనర్ బండారి డేవిడ్, ఎమ్మార్పీఎస్ కేటి దొడ్డి మండల ఇంచార్జి గువ్వల దీన్నే జబన్న మాదిగ, గట్టు నరసింహులు, ఎమ్మార్పీఎస్ గొర్లఖాన్ దొడ్డి గ్రామం అధ్యక్షులు నరసింహులు, పి.నరసింహులు, రామకృష్ణ, తిమప్ప, ఆటో రాములు, ప్రకాష్, సంతోష్ పాల్గొన్నారు.





ముగిసిన శివరాత్రి ఉత్సవాలు



నవతెలంగాణ-అలంపూర్

జోగులాంబా బాల బ్రహ్మేశ్వర ఆలయంలో నిర్వహించిన మహా శివరాత్రి ఉత్సవాలు శనివారం ముగిశాయి. ముగింపు కార్యక్రమంలో భాగంగా జోగులాంబ బాల బ్రహ్మేశ్వరుల ప్రతిమలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం సాయంత్రం ధ్వజ అవరోహణం నిర్వహించారు. ఉత్సవాల విజయవంతనికి సహకరించిన ఆయా శాఖల అధికారులు, పట్టణ ప్రజలకు ఆలయ కార్యనిర్వాహణాధికారి పురేందర్ కుమార్, చైర్మన్ నాగేశ్వర్ రెడ్డిలు కృతజ్ఞతలు తెలిపారు.

ఆలయాలను దర్శించుకున్న ఎమ్మెల్యే..



జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాలను శనివారం వరంగల్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వీరికి ఆలయ అర్చకులు సదర స్వాగతం పలికి జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

హ్యాండ్లూ మ్, టెక్స్ టైల్స్ టెక్నాలజీ డిప్లమా కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

తెలంగాణ రాష్ట్రంలోని యువతకు 2025-26 సంవత్సరానికి గాను హ్యాండ్లూమ్ అండ్ టెక్స్ టైల్స్ టెక్నాలజీ డిప్లమా కోర్సులకు దరఖాస్తులను కోరుతున్నట్లు చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు ఈ.గోవిందయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ నాంపల్లి హైదరాబాద్‌లోని కొండా లక్ష్మణ్ బాపూజీ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ వారు హ్యాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్స్ టెక్నాలజీ డిప్లమా కోర్సులో 3 సంవత్సరాల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 2025 మొదటి వారం నుంచి అడ్మిషన్స్ ప్రారంభిస్తున్నట్లు, ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఇతర వివరాలకు చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకుల కార్యాలయంలో సంప్రదించగలరని కోరారు.

కాకతీయ పాఠశాలలో.. ఘనంగా సైన్స్ డే



నవతెలంగాణ-ధరూర్

వైవిధ్యమైన ప్రణాళికలను ప్రదర్శించిన విద్యార్థులు ఈ వేడుకలను ఎంతో ఉత్సాహంతో గద్వాల ఎంఈఓ శ్రీనివాస్, పాఠశాల డైరెక్టర్ శ్రీకాంత్ జోషి, ప్రిన్సిపాల్ సీమ జేమ్స ప్రారంభించారు. సైన్స్ డే ప్రదర్శనలను గద్వాల ఎంఈఓ సందర్శించి విద్యార్థుల సృజనాత్మకతను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు సందర్శించి వారి వారి అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గో గ్రీన్ చెట్లను కాపాడుదాం పర్యావరణాన్ని పరిరక్షించుకుందామనే అంశం చాలా ఆకట్టుకుందని పాఠశాలను సందర్శించిన వారు ప్రశంసించారు. సైన్స్ డే వంటి ప్రదర్శనలు పిల్లలలోని సృజనాత్మకతను వెలికి తీసే ప్రదర్శనలను నిర్వహించటంలో కాకతీయ పాఠశాల ప్రత్యేకమైనదని ఎంఈఓ అభినందించారు. నేటి ప్రదర్శనలో వారి యొక్క చిన్ననాటి తన ప్రదర్శనలను జ్ఞాపకం చేసుకోకున్నారు.

5

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నారాయణపేట

ఆదివారం | మార్చి 02, 2025 | www.navatelangana.com

అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

షి టీమ్ పోలీసులు



నవతెలంగాణ - నారాయణపేట

ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్లో శనివారం షి టీమ్ పోలీసులు విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ర్యాగింగ్ ఈవ్ టీజింగ్, చదువుపై శ్రద్ధ, గోల్ సెట్టింగ్, క్రమశిక్షణ, టైం మేనేజ్మెంట్, అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మొదలగు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం పోలీసులు చెన్నయ్య, బాలరాజు మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై దృష్టి సారించి బాగా చదువుకోవాలని, చిన్నప్పటినుండి ఒక గోల్ ఏర్పాటు చేసుకొని దానికి అనుగుణంగానే కష్టపడి బాగా చదవాలని క్లాసులో విద్యార్థుల మధ్య చదువులో పోటీ తత్వం కలిగి ఉండాలని, మంచి క్రమశిక్షణ కలిగి ఉండాలని సూచించారు. ఎవరైనా విద్యార్థినీలను వేధిస్తే షి టీమ్ నం. 87126 70398 ఫోన్ చేసి ధైర్యంగా తెలపాలని చెప్పారు. విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇంటి నుండి స్కూల్ కి వచ్చే పై సమయంలో ఎవరైనా వేధించిన, ఎవరి పైన అయినా అనుమానం ఉంటే వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని సూచించారు.

స్వామి శాంతానంద్ పురోహిత్‌కు డాక్టరేట్

నవ తెలంగాణ - నారాయణపేట



శక్తిపీఠం వ్యవస్థాపకులు స్వామి శాంతానంద్ పురోహిత్ శక్తి పఠం ఆధ్వర్యంలో చేసిన సేవలకు ఢిల్లీ వేదికగా అమెరికన్ మేనేజ్మెంట్ యూనివర్సిటీ వారు నారాయణపేట వాసి స్వామి శాంతానంద్ పురోహిత్ కు డాక్టరేట్ అవార్డును బహుకరించారు. శక్తి పీఠం ఆధ్వర్యంలో చేసిన ఆధ్యాత్మిక, ధార్మిక, సామాజిక సేవలను గుర్తించి డాక్టరేట్ అందించినట్లు శాంతానంద్ పురోహిత్ స్వామీజీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టరేట్ రావడం తనకు మాత్రమే కాదని, ఈ నారాయణపేట ప్రాంత ప్రజానీకానికి అందరికీ వచ్చినట్లని తెలిపారు. ఈ సందర్భంగా శక్తిపీఠం సభ్యులు స్వామీజీకి శుభాకాంక్షలు తెలిపారు.

కోళ్లకువ్యాధిలక్షణాలు కనిపిస్తే సమాచారమీవ్వాలి

నవ తెలంగాణ - ఊట్కూర్

కోళ్లకు వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే పశు శాఖ అధికారులకు సిబ్బందికి తెలుపాలని అలాగే వ్యాధి లక్షణాలు ఉన్న కోళ్లకు పశువుల ఆసుపత్రికి తీసుకుని వచ్చి వైద్య పరీక్షలు చేయించుకోవాలని నాటు కోళ్ల పెంపకదారులకు పశువుల ఆస్పత్రి డాక్టర్ సాయి వరుణ్ కోరారు శనివారం మండల కేంద్రమైన ఊట్కూర్ లోని పాతపేట విధికి చెందిన భగవంతు అనే వ్యక్తి నాటు కోడిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తీసుకొని వచ్చాడు సందర్భంగా డాక్టర్ సాయి వరుణ్ చికిత్స నిర్వహించి పలు సూచనలు చేశారు ఇప్పటికే ఐదు పెద్ద నాటు కోళ్ళు ఒక చిన్న కోడి పిల్ల కండ్లు మూస్తూ కొన్ని గంటల్లోనే చనిపోయాయని భగవంతు పేర్కొన్నారు



రైతులకు న్యాయం చేయాలి

- తహసీల్దార్ కార్యాలయం నిరసన



నవ తెలంగాణ - ఊట్కూర్

నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం పనుల్లో భాగంగా చేపడుతున్న సర్వేలు రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి న్యాయం చేసి సర్వే చేయాలని కోరుతూ శనివారం మండల కేంద్రమైన ఊట్కూర్ లోని తహసిల్దార్ కార్యాలయం ముందు ఊట్కూర్ గ్రామ రైతులు నిరాసన చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మండల పరిధిలోని జీర్దేల్లి దంతన్ పల్లి ఊట్కూర్ గ్రామాల శివారులలో తమ పొలాల నుండి తమకు పూర్తి సమాచారం తెలుపకుండానే సర్వేలు చేయటం ఏమిటి అని ప్రశ్నిస్తున్నారు .తమ భూమి నుండి సర్వే చేస్తున్నారని తమకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించకుండా సర్వే చేయడం సరిది కాదని పేర్కొన్నారు. పైప్ లైన్ల కోసం సర్వే చేస్తున్నారా ? లేక ఓపెన్ కెనాల్ కోసం సర్వే చేస్తున్నారా అనే సంసిద్ధంలో ఉన్నామని రైతులు పేర్కొన్నారు. అధికారులు రైతులతో చర్చించి రైతులకు పూర్తిస్థాయిలో సర్వేపై అధికారులు అవగాహన కల్పించి సర్వే చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రైతుల కు నష్టం జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై అధికారులపై ఎంతైనా ఉందన్నారు. తమ భూములు ఎంత పోతున్నాయి తదితర విషయాలు అధికారులు తెలుపటం లేదని పేర్కొన్నారు.అనంతరం వినతి పత్రాన్ని తహసీల్దార్ కార్యాలయం అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు

సంతను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలి.

- తహసిల్దార్ రామ్ కోటి.



నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మండల కేంద్రం లోని తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో నేతాజీ చౌక్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన వారాంతపు సంతను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ రామ్ కోటి, ఎంపీడీవో కృష్ణయ్యలు అన్నారు. శనివారం ఊరుకొండ మండల కేంద్రంలో మండలంలోని అన్ని గ్రామాలు మరియు పరిసర మండలాల్లోని గ్రామాల రైతులు పలు రకాల కూరగాయలు వివిధ వంట సామాగ్రి, దుస్తుల దుకాణాలు ఏర్పాటు చేసుకున్న వారాంతపు సంతను మండల అధికారులు, ఊరుకొండ అభివృద్ధి కమిటీ సభ్యులు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. రాజకీయ పార్టీలకు అతీతంగా.. కులమత బేధ తారతమ్యం లేకుండా మండల కేంద్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే విధంగా ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని అందుకుగాను మండల అధికారులు పూర్తిస్థాయిలో తమ వంతు సహకారం అందిస్తామని అన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు వంగ సంతోష్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ ఆరిఫ్, ఎంపీటీ లక్ష్మణ్ నాయక్, ఏపీఎం సంతోష్, పాస్టర్ కృపయ్య, మోల్ సాబ్ సర్వద్దిన్, ఆంజనేయ స్వామి దేవాలయం ప్రధాన అర్చకులు, ఎక్స్ అఫీషియల్ మెంబర్ మహేష్ స్వామి, జై భీమ్ యూత్ అధ్యక్షులు భాస్కర్, అడ్వకేట్ సుభాష్ మాదిగ, ప్రేమయ్య, యువకులు, మహిళలు, ప్రజలుపాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

నవతెలంగాణ నవాబ్ పేట.

మండల పరిధిలోని కారూర్ గ్రామానికి చెందిన బండారి శేఖర్ తప్పిపోయాడని తల్లి యాదమ్మ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది.గత నెల 24న భార్యను తీసుకుని వస్తానని చెప్పి వెళ్ళిపోయాడని ఫోన్ చేసినా అందుబాటులో లేదని ఎక్కడ వెతికిన ఆచూకీ లభ్యం కాలేదు. కొడుకు ఆచూకీ కోసం వెతికి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొంది . ఈ సందర్భంగా తల్లి యాదమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు

నవతెలంగాణ - నారాయణపేట



పోలీస్ శాఖలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లలో కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, ఎస్సైగా 35 సంవత్సరాల పాటు విధులు నిర్వర్తించి ఫిబ్రవరి 28వ తేదిన పదవీ విరమణ పొందిన నారాయణపేట జిల్లా కృష్ణ పోలీస్ స్టేషన్ ఏఎస్సై పి. కథలప్ప ను శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ శాలువ, పూలమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందించి వారి సేవలను అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ పదవీ విరమణ సమయంలో ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి సంతోషం, బాధ రెండూ ఉంటాయన్నారు. పదవీ విరమణ తర్వాత ఒక కొత్త జీవితం మొదలవుతుందని, పదవీ విరమణ తర్వాత ఖాళీగా ఉంటే నిరుత్సాహం ఏర్పడుతుందని అలా కాకుండా సంతోషంగా కుటుంబ సభ్యులతో గడుపుతూ సమాజ సేవ చేస్తూ పోలీస్ శాఖ ప్రతిష్ట పెంచే విధంగా చూడాలని అన్నారు. ఈ పదవీ విరమణ కార్యక్రమంలో కథలప్ప భార్య చంద్రకళ, కొడుకులు ప్రవీణ్ కుమార్, ప్రశాంత్ కుమార్, వారి కుటుంబ సభ్యులు జిల్లా పోలీస్ కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

ఉపాధిలో ఖాళీ లు.?

- సీనియర్ మేటిల ద్వారానే పనులు
- ఆరు గ్రామాల్లో ప్రారంభం కానీ ఉపాధి పనులు

నవ తెలంగాణ - ఊట్కూర్

ఊట్కూర్ మండల వ్యాప్తంగా ఫీల్డ్ అసిస్టెంట్ లు ఉన్నారు. మండలంలో నూతన .పాత గ్రామపంచాయతీలు కలుపుకుంటే మొత్తం 23 గ్రామ పంచాయతీలు ఉన్నాయి వీటిగాను 23 ఫీల్డ్ అసిస్టెంట్లు ఉండాల్సిన ఉండగా కేవలం 9 మంది మాత్రం ఫీల్డ్ అసిస్టెంట్లు పనిచేస్తున్నారు. సంవత్సరాల తరబడి ఖాళీ ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ల స్థానంలో మిగతా 14 మంది సీనియర్ మెట్లు సంవత్సరాల తరబడి పనిచేస్తున్నారు ఫీల్డ్ అసిస్టెంట్ల తో సరి సమానంగా సీనియర్ మెట్లు కూలీల ద్వారా పనులు చేస్తున్నారు వచ్చే కూలి డబ్బులు ఏమాత్రం సరిపోవటం లేదని సీనియర్లు మేట్లు ఆవేదన చెందుతున్నారు.మండల పరిధిలోని ఓ బ్లా పూర్ తిప్రస్ పలి. వల్లంపల్లి పులిమామిడి ఊట్కూర్ చిన్న పొర్ల. ఎర్గట్ పల్లి పగిడి మరి. కొత్తపల్లి పెద్ద జట్రం నాగిరెడ్డిపల్లి తిమ్మారెడ్డిపల్లి



తండా తదితర గ్రామాలలో సంవత్సరంలో తరబడి సీనియర్ మేట్ లు గా పని చేస్తున్నామని పేర్కొంటున్నారు ప్రస్తుతం పని చేస్తున్న సీనియర్ మేట్లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా నియమకాలు చేపడితే బాగుంటుందని సీనియర్ మెట్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు ఏది ఏమైనా ఉపాధి పనులు చేయించే ఫీల్డ్ అసిస్టెంట్ల కాలి ఉన్న వాటి స్థానంలో పూర్తిస్థాయిలో ఫీల్డ్ అసిస్టెంట్లను నియమించాల్సిన అవసరం ప్రభుత్వం పాలకులు పై ఎంతైనా ఉందని మండల ప్రజలు అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని పెద్దజట్రం పులి మామిడి బిజ్వా ర్ లక్ష్మీ పల్లి నాగిరెడ్డిపల్లి మో గ్దు0పూ ర్ ఆరు గ్రామపంచాయతీలో ఉపాధి పనులు ప్రారంభం కాలేదని తెలుస్తుంది త్వరలో ప్రారంభం చేయడం జరుగుతుందని అధికారులు అంటున్నారు

ఫీల్డ్ అసిస్టెంట్ తీసుకుంటారని ఆశతో.

కాలి ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ల స్థానాల్లో సంవత్సరాల్లో తరబడి సీనియర్ మెట్లు ఉపాధి పనులు చేయిస్తున్నామని ఖాళీగా ఉన్న ఫీల్ అసిస్టెంట్ల స్థానంలో మే ట్ లకు ఫీల్డ్ అసిస్టెంట్లుగా నియమించాలి

భీమ్ శంకర్ మేట్ ల సంఘం అధ్యక్షులు ఊట్కూర్

వలసలు నివారణ అరికట్టేందుకు గత యూపీఏ ప్రభుత్వంజాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం .చట్టాన్ని తీసుకుని వచ్చింది గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరికి పని కల్పించాలని ఉపాధి కల్పించాలని ప్రవేశపెట్టడం జరిగింది పథకం బాగున్నప్పటికీ ఎంతో మంది కుటుంబాలకు వేలాది కూలీలకు ఉపాధి కల్పిస్తూ ముందుకు సాగుతుంది మరోపక్క మండలంలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ లు గ్రామ పంచాయతీ వారిగా పూర్తిస్థాయిలో లేకపోవడంతో సీనియర్ మేటిల ద్వారా ఉపాధి పనులు కొనసాగుతున్నాయి

చిన్న ఆశాతో : సంవత్సరాల తరబడి ఫిల్ అసిస్టెంట్ కాళీ ఉన్న స్థానంలో సీనియర్ మేట్లుగా ఫీల్డ్ అసిస్టెంట్లు చేసే పనిని సీనియర్ మెట్లుగా పనిచేస్తున్నామని కానీ పనికి సరిపడే డబ్బులు రాకపోవటంతో కుటుంబం గడపటం కష్టభారంగా మారుతుందని వారు పేర్కొంటున్నాను ఖాళీగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ల స్థానాల్లో ఏండ్ల తరబడి ఉపాధి పనులు చేయిస్తున్న సీనియర్ మేటు లకు ఫీల్డ్ అసిస్టెంట్లుగా తీసుకోవాలని ప్రభుత్వానికి వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

సోమవారం పనులు ప్రారంభం చేస్తాం

జాతీయ గ్రామీణ ఉపాధి పథకం లో పనులు ప్రారంభం కానీ 6 గ్రామపంచాయతీల లో సోమవారం తప్పకుండా ఉపాధి పనులు ప్రారంభం చేయడం జరుగుతుందని ఏపీవో సత్య ప్రకాష్ అన్నారు కాలి ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ల స్థానంలో మే ట్ ల ద్వారా పనులు చేయించడం జరుగుతుందన్నారు ఫీల్ అసిస్టెంట్లను నియమించుకోవాలని ప్రభుత్వం నుండి ఎలాంటి ఆదేశాలు రాలేదని తెలిపారు.

సత్య ప్రకాష్ ,ఏపీవో ,ఊట్కూర్

విద్యార్థులకు చట్టాలపై అవగాహన

నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ సంస్థ సెక్రటరీ వింధ్య నాయక్ సీనియర్ సివిల్ జడ్జి ఆదేశాల మేరకు తేదీ 1 మార్చి 2025 జిల్లాలోని తిప్రస్ పల్లి, తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాలయం బాయ్స్ సింగారం దగ్గర పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే.సురేష్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కె. లక్ష్మి పతి గౌడ్, నాగేశ్వరి విజ్ఞాన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులతో మాట్లాడుతూ ఈ లీగల్ సర్వీస్ వ్యవస్థలో ఉచిత న్యాయ సలహాలు ఇచ్చేందుకు లీగల్ డిఫెన్స్ సిస్టం ఉందని తెలిపారు. మహిళలు, ఎస్సీ, ఎస్టీ, మూడు లక్షల లోపు సంవత్సరాల ఆదాయం కలిగిన బీసీలకు న్యాయ సలహాల కోసం15100 నెంబర్ కు ఫోన్ చేసి సమస్యను చెప్తే పరిష్కారం ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి అమలు వంటివి లోక్ అదాలత్ సేవలు, న్యాయ సేవా సంస్థ చట్టాలపై అవగాహన కల్పించారు. లోక్ అదాలత్ అనేది ప్రత్యామ్నాయ వివాద పరిష్కార యంత్రాంగాలలో ఒకటి. ఇది న్యాయస్థానంలో లేదా వ్యాజ్యానికి ముందు దశలో పెండింగ్లో ఉన్న వివాదాలు, కేసులను సామరస్యంగా పరిష్కరించుకునే రాజీ చేసుకునే వేదిక. ఈ లోక్ అదాలత్ అనేది కోర్టుల వెలుపల వివాదాలను సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవడం కోసం ఉద్దేశించబడింది. దీనిని ప్రజా న్యాయస్థానం అని కూడా అంటారు. ఇది న్యాయమైన సంక్షిప్తమైన న్యాయాన్ని అందిస్తుంది. రైతులు ఎక్కువగా తెలంగాణలో పంటలతో పాటు పాడి పశువులు గొర్రెలు మేకలు, కోళ్లు చేపలు పట్టు పురుగులు వగైరా పెంపకం చే పడితే కచ్చితంగా భూసారాన్ని కాపాడుకోగలమని అన్నారు. సమగ్ర వ్యవసాయ విధానం వల్ల రైతుకు



ఒకదానిలో నష్టపోయిన మరొక దానిలో రాబడి వచ్చి ఆర్థికంగా నిలుచుకునే అవకాశం ఉంటుందనిఅన్నారు. రైతులు కొనుగోలు చేసే విత్తనాలు మరియు పురుగు మందులు కొనుగోలు చేసినప్పుడు తగిన రసీదులు తీసుకున్నట్లు అయితే నష్టం జరిగినప్పుడు మీరు సంబంధిత కంపెనీలపై నష్టపరిహార ధావాలు వేసుకోవచ్చని తెలిపారు., సైబర్ క్రైమ్స్ పై అవగాహన కల్పించారు. సాంకేతిక పరిజ్ఞానంతో కొత్త మార్గాల ద్వారా జరుగుతున్న సైబర్ నేరాల గురించి వివరించారు. డబ్బులు పోయాక బాధపడటం కంటే ముందే జాగ్రత్త వహించాలన్నారు. సైబర్ నేరానికి గురైనట్లయితే వెంబడే 1930కు కాల్ చేయాలన్నారు. న్యాయ సేవలు అంటే ఏమిటి? లీగల్ సర్వీసెస్ అథారిటీస్ యాక్ట్, 1987లోని సెక్షన్ 2(సి) ప్రకారం, "లీగల్ సర్వీసెస్" అనేది ఏదైనా కేసు లేదా ఏదైనా న్యాయస్థానం లేదా ఇతర అధికారం లేదా ట్రిబ్యునల్ ముందు జరిగే ఇతర చట్టపరమైన విచారణ మరియు ఏదైనా చట్టపరమైన విషయంపై సలహా ఇవ్వడంలో ఏదైనా సేవను కలిగి ఉంటుంది. రాజ్యాంగం హక్కులు: రాజ్యాంగ అందరికి సమాన అవకాశాలు కల్పించిందన్ని అన్నారు. రాజ్యాంగం ఒక బోధన సూత్రం అన్నారు. సామాజిక భద్రతా మరియు ప్రజలు చైతన్యంగా ఉంటేనే అన్ని హక్కులు సాధ్యమవుతయా సమాజంలోని బలహీన వర్గాలకు హక్కులు, బాల్యవివాహాలు, బాలకార్మిక చట్టాలు, తమ పిల్లలకు చిన్న వయస్సులో పెళ్లిళ్లు చేస్తే పెద్దవారిదే తప్పుగా తల్లితండ్రుల నిర్వహణ స్త్రీ మరియు పురుష ఆధిక్యత, వరకట్న వేదింపులు, సఖి సెంటర్, వోల్డీగే హోమ్, గవర్నమెంట్ నుంచి వచ్చే బెనిఫిట్స్, ప్రజలందరు సమానమే ఉన్నవాళ్లు, పేదవాళ్ళు అని తేడా లేదు, పేదరిక నిర్మూలనా, సంక్షేమ పథకాలు, సామాజిక భద్రతా మరియు వివిధ ప్రభుత్వ పథకాలు, అక్షరాస్యత మరియు చట్టపరమైన అవగాహన విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులతో మాట్లాడుతూ బాలల హక్కుల దుర్వినియోగం, పిల్లల అక్రమ రవానలు, ఆరోగ్యం, విద్యకు సంబంధించి తగిన పద్ధతులు జాగ్రత్తలు అవగాహన కల్పించారు.అమూల్యమైన చిగురించి, వారికి జ్ఞానమనే సూర్యకాంతి, ప్రోత్సాహపు వర్షాన్ని అందించడం మన కర్తవ్యం మరియు.సివిల్, క్రిమినల్,అనైతిక ట్రాఫిక్ (నివారణ) చట్టం, లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం (POCSO) మరియు న్యాయపరమైన రక్షణ, చట్టపరమైన అవగాహన మరియు రేషన్ కార్డు, బర్త్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు గురించి తెలియచేసారు. న్యాయ సేవ సంస్థల ద్వారా విద్యార్థుల హక్కులు , న్యాయాన్ని పొందడంలో న్యాయపరమైన రక్షణ, ఇదే విధంగా మీ తల్లిదండ్రులకు కూడా తెలియ జేయాలని తెలిపారు. తదుపరి లీగల్ సర్వీస్ డే సందర్భంగా న్యాయమూర్తి గారు విద్యార్థులకు అల్పాహారాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే.సురేష్ మరియు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కె. లక్ష్మిపతి గౌడ్, నాగేశ్వరి, సీనియర్ అడ్వకేట్ కలప్ప, వ్యవసాయ విస్తీర్ణ అధికారి,పంచాయత్ సెక్రటరీ, కళాశాల ప్రిన్సిపాల్ స్టాఫ్ మెంబెర్స్, పారా లీగల్ వాలంటీర్స్ , గ్రామా ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

- యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఇంచార్జి డీఎస్పి ఎన్.బుచ్చయ్య

నవతెలంగాణ - నారాయణపేట

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు యువత మాధక ద్రవ్యాలకు దూరంగా ఉండి, ఉజ్వల భవిష్యత్ కోసం బాటలు వేసుకోవాలని డిఎస్పీ లు నల్లపు లింగయ్య, ఎస్.బుచ్చయ్య లు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాలు లో శనివారం తెలంగాణ యాంటీ నార్కో ట్రిక్స్ బ్యూరో డిఎస్పి లు ఎన్. బుచ్చయ్య, నల్లపు లింగయ్య జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేకంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాంటీ నార్కో ట్రిక్స్ బ్యూరో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇన్చార్జ్ డిఎస్పి ఎన్. బుచ్చయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మాదకద్రవ్యాల నిరోధానికి ఎంతో



ప్రాముఖ్యతను ఇస్తుందని తెలిపారు. డ్రగ్స్ మహమ్మారిని ప్రారంభ దశలోనే గుర్తించి వాటిని నివారించాలని, డ్రగ్స్ విక్రయ దారులు యువతనే లక్ష్యంగా చేసుకొని తమ కార్యకలాపాలను కొనసాగిస్తారని, దీనిపై యువత చైతన్యం కలిగి ఉండాలన్నారు. మన పరిసరాలలో ఎవరైన డ్రగ్స్ విక్రయిస్తున్నారని తెలిస్తే సామాజిక బాధ్యతగా పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. డ్రగ్స్ వినియోగిస్తే ఎలాంటి ప్రభావాలు చూపుతాయి వాటి వల్ల ఎలాంటి నష్టాలు జరుగుతాయని పిపిటి ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నల్లపు లింగయ్య మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు విద్యార్థులు, ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తు వైపు ముందుకు సాగాలన్నారు. యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడడం వలన క్రమేపి ఆరోగ్యం క్షీణించడంతో పాటు అది ఒక వ్యసనంగా మారుతుందని, నేర ప్రవృత్తి వైపు దారి తీస్తుందన్న విషయం గమనించాలని పేర్కొన్నారు. తద్వారా కుటుంబ సభ్యుల సత్సంబంధాలుకు దూరమవుతారని అన్నారు. డ్రగ్స్ సమాచారం తెలిస్తే సెల్ నం. 8712671111 లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1908 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. డ్రగ్స్, గంజాయి, కోకెన్ లాంటి మత్తు పదార్థాలు విక్రయించిన వారికి కఠిన శిక్షలు తప్పవు అని డీఎస్పీ తెలిపారు. అనంతరం యాంటీ డ్రగ్స్ కి సంబంధించిన అవగాహన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించి, విద్యార్థులు, లెక్చరర్స్ తో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ అశోక్ కుమార్, ఎస్ఐ లు వెంకటేశ్వర్లు, సునిత, ఎక్సైజ్ ఎస్సైలు, లెక్చరర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇరువర్గాల దాడులు

- ఇరు వర్గాలపై కేసు నమోదు
- పలువురికి గాయాలు, ఆస్పత్రికి తరలింపు

నవతెలంగాణ -కోడేరు

నాగర్ కర్నూల్ జిల్లా కోడేరు మండల పరిధిలోని నార్యా నాయక్ తండాలో దాయాదులు శనివారం ఉదయం ఇరువర్గాలు దాడులు చేసుకొని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని ఎస్సై గోకారి తెలిపారు ఎస్సై మరియు స్థానికులు తెలిపిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి నార్యా నాయక్ తండాకు చెందిన దాయాదుల ఇండ్ల పక్కపక్కనే ఉండడంతో ఒకరిపై ఒకరు ఇంటిదగ్గర గొడవ చేసుకుని గొడవ చిలికి చిలికి గాలి వానలా పెద్దది కాగా ఒకరిపై ఒకరు మారణాయుధాలతో దాడులు చేసుకోగా ఇరువర్గాల వారికి తలలు పగలడంతో పాటు బలమైన గాయాలు అయ్యాయని తెలిపారు మూడవ రాజునాయక్ మూడవత్ రవినాయక్ ముడావత్ పాండు నాయక్ మూడవత్ బాలు నాయక్ అన్నదమ్ముల పిల్లలు కావడంతో ఇంటి పక్కన ఇల్లు ఉండడంతో చిన్నపాటి గొడవతో ఇరువర్గాలు చేసుకున్నాయని తెలిపారు. ఇరువర్గాల గొడవలకు పార్టీలు ఎంటర్ అయ్యాయి పార్టీల నాయకులు కార్యకర్తలు సంఘటన స్థలానికి చేరుకోవడంతో గొడవలు పెరిగాయని స్థానికులు తెలిపారు మూడ వత్తు రాజునాయక్ మూడవత్ రవినాయక్ ముడావత్ కృష్ణ నాయక్ ముడావత్ బాలు నాయక్ తలలు పగిలాయని శ్రీవిద్యకు ఎడమ చేయి విరగగా చిట్టెమ్మ లాలమ్మకు గాయాలైనట్లు తెలిపారు ఇరువర్గాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని బాధితులను ప్రభుత్వ ఆసుపత్రి కొల్లాపూర్ కు పంపామని ఎస్సై తెలిపారు బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

జాబ్‌మేళా.. ఉపాధి వేళ

- వరస జాబ్‌మేళాలతో యువతలో ఆనందం
- ప్రజా సేవలో సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ది మహిళలు అయినా... పురుషులు అయినా ఉపాది ఉంటేనే ఆ కుటుంభం ఆర్థికంగా నిలబడుతోంది. 25 ఏళ్లపాటు డిగ్రీ, పీజీలు చదవిన వారికి ఉద్యోగం లేక ఉపాది కరువైతే... అకుటు ంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతోంది. అమ్మ నాన్నలు కన్న కొడుకు ప్రయోజకుడు కాలేదన్న బాద అప్పుల కంటే అధికం అవుతుంది. కన్న కుమారుడు ఉద్యోగంలో చేరినా.. ఉపాధి పొందినా.. ఏరంగం లో నైనా ఆర్థికంగా ఎదిగినా ఆ బిడ్డ తల్లి దండ్రల సంతోషానికి అవధులు ఉండవు. సరిగ్గా ఇది గమినించి ఐక్యతా ఫౌండేషన్ చైర్మెన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి యువతకు ఉపాది ఉద్యోగ కల్పనే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటికే మూడు



జాబ్‌మేళాలు పెట్టి వందలాది మందికి ఉద్యోగాలు కల్పించిన ఆయన నేడు కల్వకుర్తి నియోజకవర్గం ఆమన్‌గల్‌లో మరో ఉద్యోగ మేళా పెట్టి యువతకు దిశ నిర్ధేం చూపనున్నారు. ప్రభుత్వ రంగాలు ప్రయివేటు బాట పట్టాయి. బీఎస్ఎన్ఎల్, బ్యాంకింగ్, రైల్వే, జాతీయ రహదా రులు, నేవీ, పోస్టల్ ఇలా ప్రతి రంగాన్ని ప్రయివేటు పరం చేస్తున్నారు. దేశంలో పోలీసు, ఉపాద్యాయ రంగం తప్ప ఏరంగంలో ఖాళీలను భర్తీ చేయడం లేదు. దీనికి తోడు సాంకేతిక విద్యవైపు విద్యార్థులు వెల్లడం లేదు. దీంతో విద్యార్థులకు యువతకు ఒక రంగం మీద ఆసక్తి ఉండటం లేదు. 25 ఏళ్లపాటు చదవి ఉద్యోగం రాలేదని యువత నిర్వీర్యం అవుతున్నారు. తండ్రికి తోడుగా వ్యవ సాయం చెద్దాంటే దీనిపై వారికి అవగహన ఉండదు. దీంతో యువత ఒక దశలో బవిష్యత్‌పై బరోసా లేక అసహ నానికి గురై ఆత్మహత్యలకు పాల్పడు తున్నారు. ఇది గమనించిన సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి యువత కోసం కల్వకుర్తి నియోజక వర్గంలో జాబ్‌మేళాలు నిర్వహించి వివిధ కంపెనీలలో ఉద్యోగాలు ఇప్పించే పనిలో ఉన్నారు. 2023 జూన్‌లో మేఘా జాబ్‌మేళా నిర్వహించారు. వందలాది మందికి లిమిటెడ్ కంపెనీలలో ఉద్యో గాలను ఇప్పించి యువతకు బరోసా కల్పించే పనిలో ఉన్నారు. ఇప్పటికే 3సార్లు జాబ్‌మేళా నిర్వహించి వందలాది మందికి ఉద్యోగావకాశాలు కల్పించారు. ఈ ఏడాది మరో సారి 50 కంపెనీలలో ఉద్యోగ కల్పనకై మేఘా జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు తెలుస్తోంది.

ఆయన ఆలోచన అంతా యువత చుట్టే

ఐక్యతా ఫౌండేషన్ చైర్మెన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఆలోచన అంతా యువత గురించే.యువత బాగుపడితే దేశం బాగుపడుతు ందని ఆయన విశ్వాసం. ముఖ్యంగా విద్యార్థి దశలో నాణ్యమైన చదువు చదవి యువత దశకు వచ్చే సమయానికి వారికి ఉద్యోగం రాకుండా పోతుంది.



జాబ్‌మేళాలో ఉద్యోగాలు పొంది ఆర్థికంగా అభివృద్ధి కావాలి

ఐక్యతా ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేస్తున్న జాబ్‌మేళా ను ప్రతి యువకుడు యువతులు ఉపయోగించుకోవాలి. డబ్బు సంపాదనలో ప్రభుత్వ ఉద్యోగమే కావల్సిన అవసరం లేదు. ప్రభుత్వ ఉద్యగం కంటే ప్రయివేటులోనే అధికంగా సంపాదించే అవకాశాలు ఉన్నాయి.యువతీ యువకులు నేడు ఆమన్‌గల్‌లో నిర్వహించే జాబ్‌మేళాకు వచ్చి ఉద్యోగాలు పొందాలని కోరుతున్నాం.

సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, ఐక్యతా ఫౌండేషన్ చైర్మెన్ టాస్క్ సీఓఓ, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు

శాస్త్రీయ దృక్పదం హేతుబద్ధత అవసరం

- మౌంట్ బాసిల్ ఉన్నత పాఠశాల చైర్మెన్ చంద్రకళ వెంకటయ్య

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

మానవ సమాజానికి శాస్త్రీయ దృక్పధం,హేతుబద్ధత ఎంతో అవసరం. కొన్ని సార్లు ప్రమాదాల నుంచి ఎలా కాపాడుకోవాలో శాస్త్రీయ దృక్పధం వల్ల తెలుస్తోంది. మనిషి రాతి యుగం నుంచి రాకెట్ యుగానికి ఎలా పరిణామం చెందాడనే దానికి సైన్స్ ప్రధాన కారణమని మౌంట్ బాసిల్ ఉన్నత పాఠశాల చైర్మెన్ చంద్రకళ వెంటకయ్య అన్నారు. శనివారం మౌంట్‌బాసిల్ పాఠశాలలో సైన్స్ దినోత్సవం సందర్భంగా అవగహన కార్యక్రమాలను నిర్వహించారు. విపత్కర పరిస్థితుల నుంచి ఎలా తప్పించుకోవాలో విద్యార్థులకు అవగహన కల్పించారు.354 విభిన్న సైన్స్ ప్రాజెక్టులను మౌంట్‌బాసిల్ హైస్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సైన్స్ ఎక్స్‌పోని మహబూబ్‌నగర్ మోటార్ వేహికిల్ ఇనిస్పెక్టర్ వాసుదేవముర్తి సీవీ రామన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. విద్యార్థుల ప్రాజెక్టులు అద్భుతంగా ఉన్నాయని ఆయన కొనియాడారు.కార్యక్రమంలో విద్యార్థు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ సోమశేఖర్, డైరెక్టర్ శిరీష్ ప్రవీణ్, కరస్పాండెంట్ పూజిత మోహన్‌రెడ్డి, సుశాంత్ ,కృష్ణ తధితరులు పాల్గొన్నారు.

